## ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఐదవ వార్డు ఆర పేటలో మురికి కాల్వల పై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): శుక్రవారం రోజు నా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఐదవ వార్డు ఆర పేటలో మురికి కాల్వల పై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్ చేయించడం అయినది వర్షపు నీరు ఆగి ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది ఇండ్లలో కూలర్స్ లో నీరు ఉండటంతో నీరు తీసివేయడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ ఇండ్లలో రెండు మూడు రోజులకు ఒకసారి నింపి ఉన్న నీటిని తొలగించాలని కూలర్స్ లో గాని కుండీలలో గాని కొబ్బరి చిప్పలలో టైర్లలో నీరు ఉన్నచో తొలగించాలని తెలిపినారు ఎక్కడైనా వర్షం ఆగి ఉన్నచో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంక గంగాధర్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్. సోమెడి శివ. నిజాం. ప్రజలు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు



## భువనగిరి ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



అడ్డగూడూరు మండలం(గౌతమ్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా లో పట్టణం సమీపంలోని రేణుక ఎల్లమ్మ గుడికి వెళ్ళి రేణుక ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ రైతు మండల కో ఆర్డినేటర్ తీపిరెడ్డి మేఘారెడ్డి బిఆర్ఎస్ పట్టశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్. ఐటీ. లో సీటు సాధించిన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు





నందిగామ (గౌతమ్ న్యూస్): యన్టీఆర్ జిల్లా నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పొదిలి నాగ ప్రతిభ, ఏసు బాబు ఇద్దరు విద్యార్థిని విద్యార్థులు ట్రిబుల్. ఐటీ.లో సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతమ్ ప్రమాణ స్వీకారం



అడ్డగూడూరు మండలం(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ తెలంగాణ షెడ్యూల్ కులాల ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతమ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమనికి అడ్డగూడూరు మండల వెల్దేవి - అజింపేట్ గ్రామాల నుండి అడ్డగుడురు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్ - అజింపేట గ్రామ శాఖ అధ్యక్షులు కన్నబోయిన లింగస్వామి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీష్ గౌడ్, సహకార బ్యాంకు డైరెక్టర్ పండుగ నరసింహ, మాజీ ఎంపిటిసి బోడ వెంకటయ్య.పిల్లి చిన్న, సోమయ్య, రాచకొండ శ్రీను, నిమ్మల సత్తయ్య, రాచకొండ తిరుమలేష్, చిలుకూరు వంశీ, పిల్లి ఆంజనేయులు, కోటమర్తి నరేష్, మంటుపల్లి శ్రీను, గజ్జి మల్లేష్ నిమ్మల మల్లేష్, మాదాసు రామచందర్, కన్నబోయిన మహేష్, లింగాల శ్రీను, నిమ్మల ప్రవీణ్, నిమ్మల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాధక్క సంతాప సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### రాధక్కకు విప్లవ జోహార్లు జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



బయ్యారం(గౌతమ్ న్యూస్): గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట నిర్మాత, భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్రను పోషించిన కామ్రేడ్ రాధక్క అమరత్వాన్ని స్మరిస్తూ సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తూ వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే సంతాప సభ పోస్టర్ ను శుక్రవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పోస్టర్ ఆవిష్కరణను ఉద్దేశించి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో ప్రతిఘటనా పోరాటానికి ఎంతో ప్రాధాన్యత వున్నదని,మంథని మహదేవ్ పూర్ నుండి శ్రీకాకుళం వరకు గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిఘటనా పోరాటంలో కామ్రేడ్ రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు.ఆదివాసీ,గిరిజనుల కోసం గోదావరి లోయలో అసమాన త్యాగాలతో సాగిన ఉద్యమానికి కామ్రేడ్ పుల్లారెడ్డి గారితో కలిసి నాయకత్వం వహించిన రాధక్క చివరి శ్వాసవరకు ప్రతిఘటనా పోరాట రాజకీయాలతోనే కొనసాగిందన్నారు.కామ్రేడ్ సీపీ మరణాంతరం ఆయన విలువైన రచనలను వాల్యూమ్ లుగా ముద్రించి రాధక్క విప్లవ శ్రేణులకు అందించిందన్నారు.ఆమె మరణం విప్లవోద్యమానికి తీరని లోటని,ఆమె నడిచిన ప్రతిఘటనా పోరాట బాటే భారత ప్రజల విముక్తి బాటని, ఆమార్గంలో పయనించటమే రాధక్కకు అర్పించే ఘన నివాళనివారు అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ అనురాధ,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకే కౌసల్య పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం,పార్టీ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగేందర్,నిడికొండ మహేశ్,ఎనుగుల మురలీ ,బీరెడ్డి సంగయ్య,వీరబోయిన ఐలయ్య,ఊకె శేషు తదితరులు పాల్గొన్నారు.



# చినుకు రాలదు -చింత తీరదు !!

## రైతు భరోసా రాక రైతు అవస్థ !
## రుణమాఫీ రుణం తీర్చేది ఎప్పుడు!!

నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలో వర్షాలు రైతులకు ఆశ చూపించి చివరకు నట్టేట ముంచాయి, చినుకు రాలేక తెలంగాణ రాష్ట్ర రైతాంగం చింత



చేస్తున్నారు, ఈ సంవత్సరం వర్షాలు అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించినప్పటికీ వర్షాలు సకాలంలో రాక రైతులు తమ తమ వ్యవసాయ భూములు దుక్కి దున్నుకొని విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వరుణ దేవుడు కరుణించకపోవడం వల్ల రైతాంగం దిగులు చెందుతున్నారు, కొన్నిచోట్ల వర్షాలు సకాలంలో కురవడం రైతులు విత్తనాలు వేసుకున్నప్పటికీ వర్షం లేక వేసిన విత్తు ఎండిపోతుందని ఆయా ప్రాంతాలలోని రైతులు ఆందోళన చెందుతున్నారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితి కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే అడపా దడపా పరిమితమైంది కానీ మరికొన్ని ప్రాంతాలలో వర్షం చుక్క కూడా కనిపించకపోవడం మూలంగా వ్యవసాయ భూములు విత్తనాలు వేసుకోవడానికి రైతులు సిద్ధంగా చేసుకొని ఎదురుచూస్తున్నారు, ఒకపక్క వర్షాభావ పరిస్థితులతో పాటు రైతులు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో మరోపక్క జులై మాసం పూర్తి అవుతున్నప్పటికీ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రూపాయలను విడుదల చేయలేక సమీక్ష సమావేశాల పేరుతో నా రైతు భరోసా పథకం పైన రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిమగ్నమైంది, మరోపక్క రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా సకాలంలో రుణం తీర్చలేక పోతుందని రైతులు అంటున్నారు, రుణమాఫీ కూడా ఆగస్టు 15 తారీకు లోపు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులకు ఖరీఫ్ సీజన్ మరో రెండు నెలల్లో పూర్తవుతున్న సందర్భంలో ఇప్పటివరకు రైతు భరోసనిధులు మరోపక్క రెండు లక్షల రూపాయల రుణమాఫీ నిధులను సకాలంలో






చెల్లించలేని ప్రభుత్వంపై రైతులు తీవ్ర ఆందోళన ఆవేదనతో ఉన్నారు, అవసరానికి లేని నిధులు అవసరం లేనప్పుడు రైతులకు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదని రైతులంటున్నారు, పెట్టుబడుల కోసం డబ్బులు లేక వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తూ అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకొని వ్యవసాయం చేసుకుంటున్నామని పలు గ్రామాలలో రైతులంటున్నారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలల సమయం పూర్తయిన కూడా ఇప్పటివరకు రైతులకు సబ్సిడీపై ఎరువులు క్రిమిసంహారక మందులు పెట్టుబడి సహాయని సకాలంలో అందించలేని ప్రభుత్వం సమీక్షల పేరుతోనా కోతలు విధించేందుకు షరతులు పెట్టడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శలు వస్తున్నాయి, పేద రైతులు కాయకష్టం చేసుకుని జీవిస్తున్న ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు ఎక్కువ సంఖ్యలో ఈ రాష్ట్రంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గర లెక్కలు లేకపోవడం రైతు బంధు పథకం కింద అనవసరంగా జాతీయ రహదారి రోడ్లకు, రియల్ ఎస్టేట్ భూములకు, వ్యవసాయ యోగ్యం కాని భూములకు, కాలువల పేరు మీద డబ్బులు చెల్లిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అందుకోసం రైతుల దగ్గర స్వయంగా ముఖాముఖి చర్చ జరిపి రైతుబరస పథకంలో మార్పులు చేర్పులు చేయడానికి చేస్తున్న ప్రయత్నం మంచిదైనప్పటికీ ప్రభుత్వం దగ్గర రికార్డుల ప్రకారం పరిశీలించి రైతు భరోసా పథకం కింద రైతులకు వెంటనే పెట్టుబడి సహాయని విడుదల చేయాలని రైతుల



డిమాండ్ చేస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం ఈ నెల 15 లోపు సమీక్ష సమావేశాలు అభిప్రాయ సేకరణ పూర్తి చేసి అసెంబ్లీ సమావేశాలలో రైతు భరోసా పథకం పైన చర్చ జరిపిన తర్వాతనే నిధులు విడుదల చేస్తామని చెప్పడం పట్ల రైతులు తీవ్ర విష్మయానికి గురవుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి వెంటనే రైతు భరోసనిధులు రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు,

# రేబిస్ వ్యాధితో.. జాగ్రత్త



మెట్పల్లి (గౌతమ్ న్యూస్): పెంపుడు జంతువులను ఇంట్లో సభ్యుల్లానే ప్రేమగా చూసుకుంటారు. వాటికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తారు. అయితే, వాటిని ఎంత ప్రేమగా చూసుకుంటారో.. వాటివల్ల సోకే వ్యాధుల గురించి కూడా కాస్త అవేర్నెస్ ఉండాలి. లేదంటే.. ప్రాణాలకే ముప్పు రావొచ్చు. సాధారణంగా ఇంట్లో కుక్కలను పెంచుకుంటుంటారు చాలామంది. వాటికి ఏం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ, వాటివల్ల మనకు ఏమైనా హాని కలుగుతుందనే ఆలోచనే చేయట్లేదు. ముఖ్యంగా కుక్కల వల్ల వచ్చే రేబిస్ వ్యాధి కారణంగా ఏటా వేల సంఖ్యలో ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని సర్వేలు చెప్తున్నాయి. ఇదంతా అవగాహన లోపం వల్లేనని నొక్కి చెప్తున్నారు ఎక్స్ పర్ట్స్.. కుక్క, గబ్బిలాల వంటి జీవుల ద్వారా మానవుల శరీరంలోకి ప్రవేశించే రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా మారుతుంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 56 వేల మంది రేబిస్ కి బలవుతున్నారు. రాష్ట్రాలవారీగా చూస్తూ ఆ సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. కాబట్టి కుక్క కరిస్తే నిర్లక్ష్యం చేయొద్దు అంటున్నారు డాక్టర్లు. కుక్క కాటుతో రేబిస్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పెంపుడు కుక్కలకు ఎప్పటికప్పుడు వ్యాక్సినేషన్ వేయించాలి. కుక్క కరిచినా, శరీరంపై గాయాలు ఉన్న చోట కుక్క లాలాజలం పడినా అప్రమత్తం అవ్వాలి. 12 గంటలలోపే యాంటీ రేబిస్ టీకా తీసుకోవాలని డాక్టర్లు చెప్తున్నారు.

### రేబిస్ సోకకుండా...

రేబిస్ వైరస్ రాకకుండా ఉండాలంటే పెంపుడు కుక్కలకు పుట్టిన ఆరు వారాల లోపు యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి. రెండు నెలల తర్వాత బూస్టర్ డౌస్ వేయించాలి ఆస్పత్రికి తీసుకువెళ్ల పరీక్షలు చేయించాలి..

### కుక్క కరిస్తే...

కుక్కకాటు వేసినప్పుడు 3 కరిచిన ప్రదేశుల గాయాన్ని మంచి నీటితో లేదా శుభ్రంగా కడగారి సబ్బు వాడకూడదు. 3.కుక్క కాటుకు గుడైన దేజ్ తప్పక యాండి డివి వ్యాక్సిన్ తీసుకోవాలి.. బి ర్యాన్ సూచన 5 మేరకు మూడు నెలల పాటు వ్యాసన్ తిసుకోవాలి. కరిచిన కుక్కకు రేబిస్ వ్యాధి ఉండే లేదా? నిర్ధారించుకుని దానికి అనుగుణంగా తీసుకోవాలి. ఈ యాంటీ రేబిస్ వ్యాప్తి సీతో పాటు బూస్టర్ నెలను తప్పుకుండా వేయించుకోవాలి

### కులక్షణాలు....


కుక్క కరిచిన 4 నుంచి 6 వారాల తర్వాత ఈ వ్యాధి లక్షణాలు కనబడతాయి. అవేంటంటే.. విపరీతమైన జ్వరం, తల నొప్పి, ఒళ్ల నొప్పులు రేబిస్ వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు. వ్యాధి సోకిన వాళ్లు మెదడు ఉద్వేగానికి లోనై అత్యుత్సాహంగా ప్రవర్తిస్తారు. ప్రతి చిన్న విషయానికి భయాందోళనలకు గురవుతుంటారు. కుక్క కరిచిన చోట నొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అయితే, ఈ లక్షణాలు బయటపడేవరకు ఉండకుండా కరిచిన వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లి ఇంజెక్షన్ చేయించుకోవాలి

# రైతు భరోసా సమీక్ష సమావేశంలో చిన్నారెడ్డి వర్గీలపై చిన్న చూపు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రైతు భరోసా సమీక్ష సమావేశంలో వనపర్తి మాజీ మంత్రి ప్రస్తుతం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి అనుచర వర్గాన్ని చిన్నచూపు చూస్తూ సమావేశం హాల్లోకి రాకుండా అడ్డుకున్నారని ఆయన వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కోసం నిర్వహిస్తున్న సమీక్ష సమావేశాలలో భాగంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గద్వాల, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, జిల్లాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైతు సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఈ సమావేశానికి హాజరైనప్పటికీ వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు భరోసా అభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి జి చిన్నారెడ్డి అనుచరుల తోపాటు గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులకు ఆహ్వానం లేకపోవడం అయినా కూడా సమావేశానికి వెళ్లిన చిన్నారెడ్డి అనుచర వర్గాన్ని పోలీసులు అడ్డుకోవడం పట్ల ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి, చిన్నారెడ్డి సంబంధిత పోలీసు అధికారుల పైన గరం గరం అయ్యారు, 40 సంవత్సరాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీ కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అడ్డుకోవడం తగదని చిన్నారెడ్డి ఆవేదనతో పక్కనే ఉన్న వనపర్తి డిఎస్పీ నీ హెచ్చరించారు, చాలామంది చిన్నారెడ్డి వర్గీయుల కు అవమానం జరిగిందని ఎంత అవమానం జరిగినా భరిస్తూ తాటాకు చప్పట్లకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీ జెండా నీడ కింద పనిచేస్తామని ఎవరి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని కొంతమంది చిన్నారెడ్డి అనుచర వర్గాన్ని అణచివేయడానికి కుట్ర చేస్తున్నారని పలువురు చిన్నారెడ్డి వర్గీయులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు, ఈ సమావేశం రాష్ట్రంలో అనేక చోట్ల జరిగినప్పటికీ ఎక్కడ కూడా సొంత కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు అవమానం జరగలేదని కేవలం వనపర్తి నియోజకవర్గం లో గత కొన్ని రోజుల నుంచి మాజీ మంత్రి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నారెడ్డి అనుచర వర్గానికి ప్రతి చోటా అవమానం జరుగుతుందని పలువురు గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు, ఇప్పటికైనా వనపర్తి నియోజకవర్గం లో ఏకపక్షంగా వ్యవహరించకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం చిన్నారెడ్డి సలహాలు సూచన మేరకు ప్రతి ఒక్కరు పని చేయాలని గ్రూపు తగదాలు మానుకోవాలని పలువురు గోపాల్పేట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోరారు,

## కొత్తగూడెం-పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది

### లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ: కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమరజీవి కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా కె ఎల్ ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదిని, లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తి గా ఒక్కపడు విద్యార్థి నాయకుడుగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించిన వ్యక్తని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. వందేళ్లైనా లక్ష్మారెడ్డి జ్ఞాపకాలు మర్చిపోలేనని తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.నాగమణి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, నారాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, ఆదినారాయణ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతమ్ ప్రమాణ స్వీకారం

### మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్



అడ్డగూడూరు మండలం(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ తెలంగాణ షెడ్యూల్ కులాల ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరిగారి ప్రీతమ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి వంశీ మరియు అడ్డగూడూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ కెనాల్ లో భూములు పోతున్నటువంటి రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా

### తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు , గౌరవాధ్యక్షులు పత్రాల యాద గౌడ్, అక్కమొల్ల మైసయ్య యాదవ్



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** నర్సాపూర్ చౌరస్తాలో కొండపోచమ్మ కెనాల్ లో భూములు పోతున్నటువంటి రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ గార్లు నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది కొండపోచమ్మ కేనాల్లో భూములు పోతున్నటువంటి రైతులు అంతా చిన్న సన్నకారు రైతులే బువ్వ బుక్కీ బురద కక్కినటువంటి రైతులు ఉన్న భూమి కెనాల్ లో పోతే బ్రతుకుతెరువుకు కొరకు రైతుకు ఎలాంటి మార్గం లేదు ఉన్న జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని రైతులు నష్టపోకుండా రైతులకు జీవనోపాధి కల్పిస్తూ తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం రైతులకు సరైన న్యాయం జరిగే వరకూ మా తెలంగాణ రైతు రక్షణ సమితి మద్దతుగా ఉంటుంది ఇట్టి నిరాహార దీక్షలో మహేష్ గౌడ్, నరసింహారెడ్డి, వీరస్వామి, అశోక్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,రమేష్, పెంటయ్య, చిన్న స్వామి, అంజా గౌడ్, నారాయణ పోచయ్య వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు

## మెరుగైన చికిత్స కోసం 1998-99 పదవ తరగతి

### పూర్వ విద్యార్థులు కలసి తలారి శ్రీనివాస్ గారికి 15000/- ఆర్థిక సహాయం



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** మా చిన్న నాటి మిత్రుడు గోమారం వాస్తవ్యుడు తలారి శ్రీనివాస్ గారికి గత నెల క్రితం ఆక్సిడెంట్ జరిగింది .శ్రీనివాస్ మోకాలికి ఆపరేషన్ చేశారు కుటుంబ ఆర్థిక పరిస్థితి ని దృష్టిలో ఉంచుకొని 1998-99పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ :15000/- మిత్రుడు శ్రీరాములు స్వంతంగా 25 కెజిలు బియ్యం కూడ సహాయం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు శ్రీరాంలు. వెంకటరెడ్డి. అనిల్. ముత్యాలు తదితరులు పాల్గొన్నారు. స్నేహితులందరికీ నమస్కారాలు నేను తలారి శ్రీనివాస్ గోమారం నాకు గత రెండు నెల క్రితం నాకు ఆక్సిడెంట్ జరిగింది నా మోకాలికి ఆపరేషన్ జరిగిన విషయాన్ని నా పూర్వ విద్యార్థులు నా కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని నాకు ఆర్థిక సహాయం చేసినందుకు నా మిత్రులందరికీ రుణ పడి ఉంటాను నా మిత్రులందరు నా ఇంటికి వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### స్విపర్ డాగ్ తో ముమ్మరంగా వాహన తనిఖీలు.

### చట్టవ్యతిరేక పనులు మానుకోవాలి ఎస్సై తాజుద్దీన్.



ఏటూరు నాగారం**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలినీ, చట్ట వ్యతిరేక పనులను మానుకోవాలని ఏటూరునాగారం ఎస్సై ఎస్కే తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని వై జంక్షన్. ఆర్టీసీ బస్టాండ్, ములకట్ట బ్రిడ్జి వద్ద శుక్రవారం ఎస్సై తాజుద్దీన్.



సిఆర్పిఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బందితో స్విపర్ డాగ్ తో విస్తృతంగా వాహన తనిఖీలు చేపడుతూ వాహనాల యొక్క ధ్రువకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ పరిశీలిస్తూ, అనుమానితుల ను అదుపులోకి తీసుకొని విచారించివదిలేశారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలమేరకు ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ పరిశీలనలోసీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్,ప్రతిరోజు నిత్యం ములుగు జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాలు గ్రామాలలో మత్తుపదార్థాలుగంజాయి,గుడుంబాను, పూర్తిస్థాయిలో అరికట్టడం కోసం స్విపర్ . డాగ్ హైదరాబాదులో ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ తో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాలు గుడుంబా,గంజాయి,వాసనను స్విపర్ డాగ్స్ పసిగట్టి గుర్తించడం జరుగుతుందని. నిరంతరం జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామీణ ప్రాంతాలలో సైతం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు యువత మానుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా చిన్నపిల్లల నుండి మొదలుకొని యువత వరకు బోనో ఫిక్స్ మత్తు పదార్థంగా వాడుతున్నారని విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. షాపుల వద్ద ఎవరైనా బోనో ఫిక్స్ కొనుగోలు చేయడానికి వస్తే అట్టి వారి ఫోటోలు సేకరించి దగ్గర్లో ఉన్న తమ పోలీస్ స్టేషన్లో సిబ్బందికి . అధికారుల ఫోన్ ములుగు ఎస్పీ శబరీష్ 8712670100. ఏటూరు నాగారం.8712670104. ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ. ఏటూరు నాగారం.8712670113సిఐ అనుముల శ్రీనివాస్. ఏటూరు నాగారం. ఎస్ ఐ.8712670090 ఎస్.కె తాజుద్దీన్. నెంబర్లకు . సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## పుస్తక ఆవిష్కరణ



మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పుప్పాల నవీన్ కుమార్ రచించిన ఓడిపోవడం అంటే ఆగిపోవడం కాదు పుస్తకాన్ని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రుతి ఓజా చేతుల మీదుగా హైదరాబాద్ లో ఆవిష్కరించడం జరిగింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మరియు యువత ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడినీ ఎలా ఎదురుకోవాలి మరియు అపజయాలను ఏ విధంగా ఎదుర్కోవాలో ఈ పుస్తకం చదివి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఇంటర్ ఎడ్యుకేషన్ కమిషనర్ శృతి ఓజా సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శ్రీమతి జయప్రద భాయి, ప్రిన్సిపల్ ఆర్. వెంకటేశ్వర్ రావు. అధ్యాపకులు గణేష్ మరియు కళాకారుడు టేకుల గోపి పాల్గొనడం జరిగింది

# రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా!!

### రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజక పాలన!!




రైతు భరోసా అభిప్రాయ సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని రైతులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన దిశగా ముందుకు సాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా పథకం అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు, శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా రైతు భరోసా అభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతు సంక్షేమం దృష్ట్యా రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని లక్ష్యంతో అందరి అభిప్రాయాలు సలహాలు సూచనలు తీసుకుంటున్నామని అన్ని విషయాలు క్రోడీకరించి అసెంబ్లీ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో చర్చించి అందరి అభిప్రాయం మేరకే రైతు పరస పథకం ఈ రాష్ట్రంలో అమలు చేస్తామని సన్న ,చిన్నకారు రైతుల న్యాయం చేస్తామని ఆయన అన్నారు, గత ప్రభుత్వం హాయంలో జరిగిన లోపాలను చక్కదిద్ది సంక్షేమ పథకాలు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అయ్యే విధంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ఏర్పడిందని ఆయన అన్నారు, అనంతరం చట్టసభలో రైతు భరోసా పథకం గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని రైతు భరోసా విషయంలో స్పష్టమైన కార్యక్రమంతో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు ప్రజల అభిప్రాయాలు రైతుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని రాష్ట్ర అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం శక్తివంచ లేకుండా కృషి చేస్తుందని అన్నారు, రైతులకు ఉపయోగపడే విధంగా రైతు పరశు పథకాన్ని అమలు చేస్తామని గతంలో జరిగిన తప్పులు జరగకుండా పకడ్బందీగా అందరి ఆలోచన మేరకే ఈ పథకం అమలు చేస్తామని అన్నారు, అనంతరం తర్వాత రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎందుకోసం ప్రభుత్వం చిత్తశితో పని చేస్తుందని అన్నారు,ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన కూడా ప్రజల అభిప్రాయం మేరకే ప్రజల సమక్షంలో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ఏర్పడిందని అందుకోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి వారి సూచన మేరకే అమలు చేస్తామని అన్నారు ఈ రాష్ట్రంలో 96% చిన్నక్క రైతులు కష్టపడి వ్యవసాయం చేసుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి రైతు భరోసా పథకం అమలు చేస్తామని అన్నారు, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అన్నారు, ప్రజల సొమ్మును ప్రజలకు పంచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తామని అన్నారు, అనంతరం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఈ రాష్ట్ర ఖజానాల్లో చిల్లి గవ్వలేదని ఈ రాష్ట్రం ఎనిమిది లక్షల కోట్ల అప్పులో ఉందని అయినా కూడా రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అందుకోసం ఇచ్చిన మాట ప్రకారం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కృష్ణారావు అన్నారు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లలు చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు 90 శాతం ఉన్నారని అందుకోసం పది ఎకరాల వరకు రైతు భరోసా పథకం అమలు చేయాలని సూచించారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ, ఈ రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి పాత్ర ఉంటుందని ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం తాను కృషి చేస్తానని అన్నారు,ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి, మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు , వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్దిన్ రెడ్డి, వనపర్తి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సంచిత గంగ్వార్, నారాయణపేట కలెక్టర్ సిక పట్నాయక్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, తోపాటు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు రైతు సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు, ఈ సమావేశానికి ఎంతో మంది రైతులను అనుమతించకపోవడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ కార్యకర్తలను రైతులను మాత్రమే లోపలికి అనుమతించిందని వివిధ గ్రామాల రైతులు ఆరోపించారు, మరోపక్క జర్నలిస్టులను కూడా కొంతమందిని సమావేశ మందిరంలోనికి పోలీసులు అనుమతించకపోవడం అని జర్నలిస్ట్ సంఘాలు తప్పుపట్టాయి, మీరు ఏమైనప్పటికీ రైతు భరోసా సమావేశం ప్రశాంతంగా ముగిసింది,

# గిరిజన సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలి

### ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి అని మంత్రి సీతక్కను కోరిన బోడ రమేష్ నాయక్

### లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు



మానుకోట జిల్లా/కొత్తగూడ**(గౌతమ్ న్యూస్):** శుక్రవారం కొత్తగూడ మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో మంత్రి సీతక్కను కలిసి మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరిన జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారితో పాటు దాదాపు పది సంవత్సరాల పాటు ఎటువంటి స్థాన చలనం లేకుండా మర్రిచెట్టుల పాతుకుపోయిన అవినీతి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పిల్లల పొట్టలు కొడుతూ ప్రతి హాస్టల్ వార్డెన్ ల నుండి 20% కమిషన్లు తీసుకుంటూ మరియు ఎస్టీలకు వచ్చే కార్పొరేషన్ నిధులు గాని అదేవిధంగా ఈ ఎస్ ఎస్ స్కీం సీఎం ఎస్ టి ఈ ఐ స్కీం వాటిలో కూడా అర్హత లేని వారికి లోన్లు ఇవ్వడం జరిగింది వారిచే డబ్బులకు కక్కృతి పడి తన ఆదాయానికి మించిన ఆస్తిని సంపాదించుకోవడం జరిగింది. మాడ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన ఉద్యోగి ఇటువంటి ఇంక్రిమెంట్ లేకుండా పది సంవత్సరాలపాటు మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో పనిచేస్తూ మిగతా ఉద్యోగులపై హుకుం జారీ చేస్తున్నాడు ఇతనికి జిల్లా అధికారి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఈ జిల్లా అధికారి హాస్టల్లో వర్కర్ గా పనిచేస్తున్న ఉద్యోగిని దాదాపు రెండు సంవత్సరాలుగా తన సొంత కారు డ్రైవర్గా వాడుకుంటున్నారు. ఈ విధంగా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడు. గత సంవత్సరం క్రితం దసరా పండుగ సెలవు రోజు స్పెషల్ హాస్టల్లో విందులు చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ హాస్టల్లో ఉండే వస్తువులను ఉపయోగించుకుంటూ విందు భోజనాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అప్పటి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను కోరిన కూడా ఫలితం లేకపోయింది. ఈ సోమాని అనే ఉద్యోగిపై హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండి కూడా జిల్లా అధికారి అతనికి సర్వ అధికారాలు ఇచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడటానికి సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఇకనైనా మంత్రి సీతక్క దీనిపై స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి. మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం గ్రామం హజారియా తండాకు చెందిన లంబాడి కుటుంబాలకు 2008వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద వి.ఎస్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 260 /ఎ లో 3.22 గుంటలు, 345/ఎ లో 6 ఎకరాల భూమిని ఎకరం 60,000 చొప్పున మొత్తం తొమ్మిది 9.22 ఎకరాలకు ఐదు లక్షల 73 వేల రూపాయలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. కానీ భూమి అమ్మిన రైతులు తన అంగ బలం రాజకీయ బలం ఆర్థిక బలాన్ని ఉపయోగించి మాజీ ప్రజా ప్రతినిధుల అండదండల తోటి ఆ భూమిని గిరిజన పేద లంబాడి రైతులకు అప్ప చెప్పకుండా అతనే సాగు చేసుకుంటున్నాడు ఈ విషయంపై గత పది సంవత్సరాల పాటు జిల్లా కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అవినీతికి పాల్పడి వారిచే డబ్బులు తీసుకుంటూ మమ్ములను మోసం చేస్తు, మా భూముల పై మేము పోతే మాపైన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తున్నారు. మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున మంత్రి దీనిపై స్పందించి వెంటనే ఐటీడీఏ ద్వారా గిరిజన కుటుంబాలకు కేటాయించిన భూములను గిరిజన లంబాడి కుటుంబాలకు స్వాధీన పరచాలని కోరగా మంత్రిగారు సానుకూలంగా స్పందించి వెంటనే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నాయక్, సాయి నాయక్, బాధితులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన మహబూబాబాద్ కలెక్టరేట్




### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, అడ్డుకున్న పోలిసులు

### పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

మానుకోట జిల్లా**(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివేకానంద సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించే తరుణంలో పోలిసులు అడ్డుకున్నారు. కలెక్టరేట్లో ఏఓ కి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు పేద విద్యార్థులకు చదువు అందకుండా ఉంటుంది. మహబూబాబాద్ జిల్లాల్లో స్కాలర్ షిప్లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులకు సరైన విద్యా అందడం లేదు. దానితో పాటు జిల్లాలో ఉన్న ప్రైవేట్ కళశాలలు మూసుకునే పరిస్థితికి వచ్చాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు చదువును కొనుక్కునే పరిస్థితికి వస్తారు. మా డిమాండ్స్ :-పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎస్.సి, ఎస్.టి, బి.సి గురుకులాలకు పక్క భవనాలు నిర్మించాలి. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి. గిరిజన సంక్షేమ శాఖలో ఆక్రమంగా కొనసాగుతున్నా డిప్యుటేషన్ ను రద్దు చేయాలి. మన ఊరు-మన బడి పథకం క్రింద మంజూరి అయిన పనులను పూర్తి చేయాలి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా గిరిజన యూనివర్సిటిని ఏర్పాటు చేయాలి. మహబూబాబాద్ జిల్లాలో శిథిలావ్యస్తకు చేరిన భవనాలను కూల్చి కొత్త భవనాలను నిర్మించాలి. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, వీరెందర్, గుండ్ల రాకేష్, కాళ్యాణ్, వంశీ, సంజు, వివేక్ ఎస్ఎఫ్ఐ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## పల్లంపల్లి ఎత్తిపోతల పథకం నుండి నీటిని ప్రారంభించిన

### నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ **(గౌతమ్ న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వం అన్ని పనుల్లాగే ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిందని, కనీసం నిర్వహణ పనులూ చేపట్టలేదని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పల్లంపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి అని ఆరోపించారు. వాటిని సరిదిద్దడానికే ఆరు నెలలు సమయం పడుతుందని, సమస్యలను ప్రాధాన్యతా క్రమం లో పరిష్కరిస్తాం స్పష్టం చేశారు. రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని, గత అరాచక పాలనలో సాగు నీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు అని మండిపడ్డారు. ఈ మండలం లోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం పల్లంపల్లి ఎత్తిపోతల పథకం అని, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తాను అని రైతులకు చెప్పారు. గత ఎన్నికలలో మండలం నుంచి, గ్రామం నుంచి తనకు మంచి మెజార్టీ అందించారు అని, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనని, ఎన్ని పనులు చేసినా రుణం తీర్చుకోలేనని స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి



మెట్పల్లి **(గౌతమ్ న్యూస్):** శుక్రవారం రోజున సాయంత్రం అందాద నాలుగు గంటల సమయంలో మెట్పల్లి మండలంలోని వేంపేట గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని మెట్పల్లి ఎస్సై చిరంజీవి కి నమ్మదగిన సమాచారం రాగా, అతడు తన సిబ్బందిని తీసుకొని వెంటనే పేకాట ఆడుతున్న స్థలమునకు వెళ్లగా అక్కడ కొంతమంది పేకాట ఆడుతున్నారు. అచ్చట ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుచుండగా పోలీస్ వారికి పట్టుబడినారు మరియు పోలీస్ వారి రాక ను గమనించి ముగ్గురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయినారు. పేకాట ఆడుతు పట్టుబడిన ఐదుగురు వ్యక్తులు 1) పెంటపర్తి విజయసాగర్, 2)జెల్లా శ్రీనివాస్ 3)ఏలేటి విక్రమ్ రెడ్డి 4)పెంటపర్తి శ్రీనివాస్ 5)అల్లూరి సురేందర్ గా మరియు పారిపోయిన ముగ్గురు వ్యక్తులు 1)జెల్ల గంగాధర్ 2) బర్ల సుధీర్ 3) నర్సా రెడ్డి అని, వీరందరూ వేంపేట గ్రామానికి చెందిన వారని సిఐ తెలిపినారు. పట్టుబడిన వారి వద్ద నుండి 14,200/- రూపాయలు మరియు ఐదు సెల్ ఫోన్ల ను పంచనామా రాసి ఎస్ఐ స్వాదీన పరుచుకొని, వారిని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకు రాగా తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపబడునని మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకున్న ఎస్ఐ ని మరియు సిబ్బందిని సిఐ నిరంజన్ రెడ్డి అభినందించినారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి, కౌన్సిలర్ కంచర్ల జములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పట్టణంలోని పంజాబ్ గడ్డ 8 వ వార్డులో డ్వాక్రా గ్రూపుల సమైక్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి, 8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జములయ్య మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమై 15 రోజులు కావస్తున్న మీ ఇళ్లల్లో నీళ్లు నిలువ ఉంచకుండా ఇంటి పక్కల టైర్లల్లో గాని బకెట్లలో గాని నీరు నిల్వ ఉన్నచో తక్షణమే పడబోసి దోమల ను నివారించుకోగలరు అదేవిధంగా డ్వాక్రా గ్రూపులు స్వయం ప్రతిపత్తి కలిగిన కుటీర పరిశ్రమలు ఇస్తరాకుల తయారుచేసే మిషన్లు కానీ బుట్టలల్లే మిషన్లు గాని పచ్చడ్లు తయారు చేసే మీ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా డ్వాక్రా గ్రూపులు ఉపయోగపడాలని మీరు తీసుకున్న లోన్లు మీ పిల్లలు పై చదువులకి ఉపయోగించుకోవాలని డ్వాక్రా గ్రూపు సభ్యులకి సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్పి అంగన్వాడీ టీచర్లు మెప్మా సిబ్బంది వార్డులో ఉన్న గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

### సింగరేణి బొగ్గు వేలాన్ని మరియు ప్రైవేటీకరణను

## కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు 6వ రోజు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి ప్రారంభించి ,సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొగ్గు బావులు 2030 నాటికి నిలువలు తరిగిపోయే అవకాశం ఉందని తద్వారా తెలంగాణ రాష్ట్రం లోని సింగరేణి ఆధారిత ప్రాంతాలలో ఉద్యోగ ఉపాధి కల్పన కోల్పోయే ప్రమాదం ఉందని బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా సింగరేణికే ఇవ్వాలని లేకపోతే ఉద్యమం ఉదృతం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) గౌరవ సలహాదారుడు డి.శేషయ్య, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి, కొత్తగూడెం కార్పొరేట్ కార్యదర్శి రమణ మూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య, సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, యూనియన్ నాయకులు క్రిస్టఫర్, ఎస్.కె హుమాయున్, మధు కృష్ణ, పల్నాటి ప్రశాంత్, సందెబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, రాజేశ్వరరావు,గోపికృష్ణ, సురేందర్, చంద్రయ్య, ప్రకాష్ , సుదర్శన్ సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు బరిగెల భూపేష్, ఎస్.కె ఖయ్యూం, మహిళ సమైక్య జిల్లా నాయకులు సత్తెనపల్లి విజయలక్ష్మి,పల్నాటి వీణ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ రివ్యూ మీటింగ్

### సింగరేణి డిజిఎం పర్సనల్ బి.శివ కేశవరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న డిపార్ట్మెంట్ సీనియర్ పిఓలు/వెల్ఫేర్ ఆఫీసర్ మరియు సంబంధిత ఉద్యోగులతో కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రివ్యూ మీటింగు లో కొత్తగూడెం ఏరియాలో వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ఉద్యోగుల పర్సనల్ ఫైల్ డిజిటలైజేషన్ (స్కానింగ్) మరియు వారి కుటుంబ సభ్యులు పాస్ పోర్ట్ ఫోటోల స్కానింగ్ లను త్వరితగతన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది అలాగే ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సీఎంపిఎఫ్ ఆన్లైన్ ద్వారా సెటిల్మెంట్ చేస్తున్న క్లెయిమ్స్ లు ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన సెటిల్మెంట్ చేయుట కొరకు కావాల్సిన సలహాలు సూచన లను తెలియజేయడం జరిగింది అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను ప్రతినెల 10వ తారీఖు లోపు పంపించినట్లయితే వారి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను ఎటువంటి జాప్యం లేకుండా సెటిల్మెంట్ చేయవచ్చు అని తెలియజేశారు. ఇట్టి విషయమును నందు ఎటువంటి సహకారాలు కావాలన్నా సీఎంపిఎఫ్ ఆఫీస్ వారు మరియు రీజినల్ కమిషనర్ గారు సహకరిస్తారని తెలియజేశారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు కు అప్లై చేసిన ఉద్యోగస్తుల దరఖాస్తులను పంపించినప్పుడు వారి యొక్క వివరాలు తప్పక తనిఖీ చేసి పంపించాలని అలాగే వారికేమైనా ఛార్జ్ షీట్ ఇచ్చినట్లయితే అవి క్లియర్ చేసి పంపించాలని తెలియజేయడం జరిగింది. 2023 సంవత్సరంలో గైర్హాజరు అయిన ఉద్యోగులస్తులకు ఇచ్చిన ఛార్జ్ షీట్ లను సకాలంలో పూర్తి పూర్తిచేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న ఏమైనా ఛార్జ్ షీట్స్ ఉన్నట్లయితే వాటిని కూడా పూర్తి చేయాలని కంపెనీ సిక్ లిస్ట్ లో ఉన్న వారిని వివరాలను అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు. కాంట్రాక్ట్ వర్కర్స్ కు మెడికల్ స్క్రీనింగ్ పరీక్షల వివరాలను అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మిగిలిన కాంట్రాక్ట్ వర్కర్స్ కు కూడా స్క్రీనింగ్ టెస్ట్ చేయవలసిందిగా తెలియజేశారు. అలాగే హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు అధికారులతో సంప్రదించి కాంటాక్ట్ ఉద్యోగులకు కూడా ఇన్సూరెన్స్ కవరేజ్ ఇస్తున్నందున ప్రతి కాంటాక్ట్ వర్కర్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ నందు ఖాతా తీసుకోవాలని దానివల్ల జరుగు ప్రయోజనాలను వివరించాలని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగస్తులను డిపెండెంట్ ఉద్యోగం నందు కానీ ప్రమోషన్ ఇంక్రిమెంట్ లలో కానీ ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సంప్రదించి వాటిని క్లియర్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) తో పాటు డివైపిఎం. జికెఓసి ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం మురళి, కే దేవదాస్, విజయ సందీప్, వి.అజయ్, జి.సంఘమిత్ర మరియు వివిధ విభాగాల సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్ లో భగ్గుమన్న విభేదాలు!!

## రైతు భరోసా సమీక్షలో ప్రోటోకాల్ వివాదం!!

## చిన్నారెడ్డి వర్సెస్ మేఘా రెడ్డి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంలో జరిగిన ఉమ్మడి జిల్లా రైతు భరోసా పథకం అభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, వర్సెస్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీమంత్రి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాల చిన్నారెడ్డి మధ్య మరోసారి వర్గ పోరు ప్రోటోకాల్ వివాదం తో బయటపడింది, గత కొంతకాలం నుంచి



2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి చిన్నారెడ్డి మధ్య ఎమ్మెల్యే మేఘా రెడ్డి మధ్య కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు వర్గ బేధాలు సాప కింద నీరు లాగా కొనసాగుతున్న విషయం అందరికి తెలిసిందే, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా చిన్నారెడ్డికి టికెట్ ఇచ్చినప్పటికీ ఆ తర్వాత జరిగిన పరిణామాల వల్ల చిన్నారెడ్డి అభ్యర్థత్వాన్ని రద్దు చేస్తూ మేఘా రెడ్డికి టికెట్ కేటాయించారు, అప్పటినుంచి ఇప్పటివరకు ఇద్దరు నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ ఎడమొఖం, పెడ మొఖం పెట్టుకున్నారు,ఒకరి సమావేశాలకు మరొకరు హాజరు కాకపోవడం ప్రోటోకాల్ వివాదం కొనసాగుతూ వస్తుంది, ప్రారంభోత్సవాల ,శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చిన్నారెడ్డికి సమాచారం ఇవ్వకుండా చేయడం చిన్నారెడ్డి చేసే కార్యక్రమాలకు ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా చిన్నారెడ్డి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ఈ నేపథ్యంలో రైతు భరోసా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీ బోర్డు లపై చిన్నారెడ్డి ఫోటో లేకపోవడం, చిన్నారెడ్డి ఫ్లెక్సీ బోర్డులపై ఎమ్మెల్యే ఫోటో లేకుండా ఫ్లెక్సీలు వెలిశాయి, అంతేకాక రైతు భరోసా ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాల్లో కేవలం ఎమ్మెల్యే అనుచర వర్గం కార్యకర్తలు మాత్రమే లోపలికి అనుమతించారని చిన్నారెడ్డి వర్గీలను ఆయన కార్యకర్తలను బయట పెట్టడం వల్ల లోపలికి అనుమతించకపోవడానికి జీర్ణించుకోవాలని చిన్నారెడ్డి పక్కనే ఉన్న అధికారులను పోలీసులను దుమ్ము దులిపారు, వనపర్తి నియోజకవర్గం లో పోలీస్ అధికారులతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట వింటూ ఆయనకు ప్రాముఖ్యత ఇస్తున్నారని చిన్నారెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు, రైతు భరోసా సమీక్ష సమావేశానికి చిన్నారెడ్డి అనుచర వర్గంతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పట్ల చిన్నారెడ్డి వర్గీయులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు, వనపర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు వేరువేరుగా ఉన్నాయి, ఎవరి కార్యక్రమాలు వాళ్ల నిర్వహించుకుంటున్నారు, ఇప్పటివరకు కలిసికట్టుగా ఇద్దరు ఒకటైన రోజు సందర్భాలు లేవు, నియోజకవర్గంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో పోటా పోటిగా ఇద్దరు నాయకులు కండువాళ్ళ పప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు, రాబోయే రోజుల్లో ఆధిపత్యం కోసం ఇప్పటినుంచి బల నిరూపణ చేసుకుంటున్నారని అంటున్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం అనేక ఆటుపోటులు కార్యకర్తలు గ్రామస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు కూడా ఉన్నాయి, ఈ మధ్యకాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వచ్చినప్పటికీ ఇద్దరు నాయకుల మధ్య మాత్రం కార్యకర్తలు నాయకులు నలిగిపోతున్నారు, ఈ సమస్య ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ అధిష్టానానికి తెలిసినప్పటికీ ఇప్పటివరకు రాజీ చేయకపోవడం అధిష్టానం జోకం చేసుకోకపోవడం పట్ల కార్యకర్తల్లో నిరుత్సాహం గురవుతున్నారు, తొందరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ బహిరంగ సభలో ప్రకటించిన నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కట్టెకుతుందని అభ్యర్థుల కేటాయింపు ఏ విధంగా జరుగుతుందని పార్టీ కోసం ఇంతకాలం పనిచేసిన నాయకులు కార్యకర్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, ఇటీవల వనపర్తి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే అనుచరుడు బి శ్రీనివాస్ గౌడ్ ను నియమించింది, ఈ విషయంలో చిన్నారెడ్డి కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేరును ప్రతిపాదించినట్టు విశ్వసనీయవర్గా ద్వారా తెలుస్తుంది, కానీ రాబోయే రోజుల్లో మున్సిపల్ చైర్మన్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపిటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో డైరెక్టర్లు సింగల్ విండో చైర్మన్లు, తోపాటు నియోజకవర్గాలలో నామినేటెడ్ పదవుల కోసం నాయకులకు ఏ విధంగా ఎంపిక చేస్తారని ఎవరి పెత్తనం చెల్లుతుందని ఇప్పటినుంచే నాయకులలో కార్యకర్తల్లో అయోమయం నెలకొన్నది, నియోజకవర్గంలో అధికార యంత్రాంగం కూడా ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రాధాన్యత ఇస్తున్నారని చిన్నారెడ్డి మనస్థాపానికి గురైనట్లు తెలుస్తుంది, అధికారుల తీరుపై చిన్నారెడ్డి బగ్గుమంటున్నారు, ఇది ఇలా ఉండగా ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రచారరోపణలు విలేకరుల సమావేశాలలో బయట పెట్టుకుంటున్నారు, కాంగ్రెస్ పార్టీ లో ముఖ్యంగా కార్యకర్తలు ముఖ్యమని వాళ్ళ శ్రేయస్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ కార్యకర్తలను విస్మరించి వాళ్లను గుర్తించకుండా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుండా వర్గ పోరు మధ్యన కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంటున్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధానంగా కార్యకర్తలే కారణమని కాంగ్రెస్కు కార్యకర్తలు పట్టుకొమ్మలని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ



కాంగ్రెస్ పార్టీలో మాత్రం నాయకుల తీరు మారడం లేదు, వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ లో కొనసాగుతున్న వర్గ విభేదాలు, ప్రోటోకాల్ వివాదాలు, ఇద్దరు నాయకులు ఆరోపణలు ప్రచారరోపణలు చేసుకుంటున్న విషయాల పట్ల అధిష్టానం తగు నిర్ణయం తీసుకోవాలని పార్టీని కాపాడాలని కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న కార్యకర్తలు నాయకులు అంటున్నారు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పేరు ఉన్న చిన్నారెడ్డిని చిన్నచూపు చూస్తున్నారని ఆయన వర్గీయులు గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంద్రతి గణేష్ గౌడ్ ఆరోపించారు, రైతు భరోసా సమీక్ష సమావేశంలో గోపాల్పేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అవమానం జరిగిందని ఆయన అన్నారు, ఎమ్మెల్యే ఆయన వర్గీయులకు మాత్రమే లోపలికి అనుమతించారని గణేష్ గౌడ్ అన్నారు, ఎమ్మెల్యే వర్గం మాత్రం చిన్నారెడ్డికి చెక్కు పెట్టాలని ఉద్దేశంతో ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్నట్లు తెలుస్తుంది, మొత్తమ్మీద వనపర్తి కాంగ్రెస్ లో కుమ్ములాటలు, వర్గ విభేదాల విషయంలో ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు,

# రైతు భరోసా పై పరిమితి విధించేందుకు కాలయాపన!!

### ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి!!

### జర్నలిస్టులకు అవమానం!!

### టిఆర్ఎస్ నాయకుడు నందిమల్ల అశోక్ ఆరోపణ!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** రైతు భరోసా పై అభిప్రాయ సేకరణలో బాగంగా ఉమ్మడి జిల్లా రైతుల సమావేశం ఒక ప్రహసనంగా,మొక్కుబడిగా నిర్వహించారు. వ్యక్తిగతంగా రైతుల దగ్గరకు వెళ్లి అభిప్రాయాలు సేకరించాల్సిన సబ్ కమిటీ అత్యంత భద్రత నడుమ,రైతుల ముసుగులో నిర్ణయించిన కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల,ప్రభుత్వ మద్దతుదారుల అభిప్రాయాలు విని ముగించాడాని మరియు సబ్ కమిటీ రైతుల ముఖాముఖి సంభాషణలు బయటి ప్రపంచానికి తెలియ జేసే జర్నలిస్టులపై ఆంక్షలు విధించి లోపలికి అనుమతించక పోవడానికి బి.ఆర్. యస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వనపర్తి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఆరోపించారు, రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సాగులో ఉన్న భూమికి,రాష్ట్రములో ఎన్ని ఎకరాలు రైతు కలిగిఉంటే అన్ని ఎకరాలకు వర్షాకాలం, యాసంగి రెండు పంటలకు ఏకారాకు 7500చెల్లించాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వంలో వ్యవసాయంకు సంబందించి సమాచారం అంతా ఉన్నా కేవలం రైతు భరోసా ఇచ్చేందుకు కాలయాపన చేయడం రైతులకు ద్రోహం చేసినట్లే అవుతుంది రైతులు తమ సాదక బాధలు చెప్పి పరిష్కారం కోసం వస్తె అనుమతి లేదని ఆరుబయట రైతులను అడ్డుకోవడాని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు, విద్యార్థులు,నిరుద్యోగులు తమ ఉద్యోగాల కోసం నిరసనలు ధర్నాలు చేస్తుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తమ జీతాల కోసం అల్లాడుతుంటే.. రైతు భీమా, రైతు బంధు, రైతు రుణా మాఫీ అందక కరువుతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కాంట్రాక్టు ఉద్యోగులు జీతాలు లేకుండా అలాడిపోతుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఉద్యమిస్తుంటే...రైతులను నట్టేట ముంచేందుకు హెలికాప్టర్లో ప్రయాణిస్తూ ఏ.సి రూములలో కూర్చుని అభిప్రాయ సేకరణ పేరిట ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని బి.ఆర్.ఎస్ నాయకులు నందిమల్ల అశోక్ హెచ్చరించారు, కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అందరి రైతులకు పరిమితి లేకుండా సాగులో ఉన్న ప్రతీ గుంటకు రైతు భరోసా ఇవ్వాలని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతు కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని షరతులు లేకుండా 2లక్షల ఋణ మాఫీ చేయాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు, లేని పక్షంలో రైతులు ప్రజా సంఘాల మద్దతుతో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిజమైన రైతులకు ఎల్ఈడి స్క్రీన్ వీడియోల ద్వారా బయటనే అవకాశం కల్పించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకు మాత్రం రాజద్వారం ద్వారా లోపలికి అనుమతించి కాంగ్రెస్ పార్టీ సమావేశంగా రైతు భరోసా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారని నందిమల్ల అశోక్ ఎద్దేవా చేశారు,

## చిన్నారిని ఆశీర్వదించిన సమ్మీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు
### చిలువేరు సమ్మయ్య గౌడ్





కేసముద్రం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఉప్పరపల్లి గ్రామాని కి చెందిన ఏర్పుల వెంకన్న. కళ్యాణి . స్వరూప - గార్ల దంపతుల కుమార్తె చి స్వాతిక కి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో.ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ శ్రీరామోజు మహేశ్వర చారి, మెట్టు రవీందర్ రెడ్డి, ఎసల్ల సత్యనారాయణ, యాస వెంకట్రెడ్డి పబ్బతి నరసింహారావు.మేడెం రాజు ఏర్పుల మహేందర్ చాగంటి శ్రీను బిక్షపతి.శ్రీను.నివాస వెంకన్న ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య ఫౌండేషన్ సభ్యులు: .వీరేందర్. గాజుల రవి ..కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు



## రేగుంట మల్లన్న స్వామి ఆలయానికి మంజూరైనా





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో పది లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని రేగుంట యాదవ సంఘం సభ్యులకు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రేగుంట శ్రీ మల్లన్న స్వామి (మల్లిఖార్జున)ఆలయానికి టిటిడి ఎండోమెంట్ ద్వార మంజూరైనా పది లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాపీని శుక్రవారం యాదవ సంఘ పెద్ద మనుషులకు అందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ టిటిడి బోర్డు మెంబర్ గా ఉండి నిధులు మంజూరు చేపించిన మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావ్ కి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి యాదవ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు అలాగే ఇట్టి ప్రొసిడింగ్ రావడానికి మొదటి నుండి కృషి చేసిన గనవేని మల్లేష్ యాదవ్ కి , యాదవ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు...ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య విఎస్ఎస్ చైర్మన్ కలసాని రాజన్న యాదవ్ యాదవ సంఘం పెద్ద మనుషులు నేతుల గంగారాం యాదవ్ దండికే ప్లాట్ల రమేష్ యాదవ్ బండారి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





నర్సంపేట (గౌతమ్ న్యూస్): 16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ హంతకుడు ప్రేమోన్మాది నాగరాజును ప్రభుత్వం పరంగా ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడే విదంగా చూస్తామని అన్నారు తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరుపున ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు అందిస్తామని అన్నారు ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు మరియు వారి రక్షణకు ప్రభుత్వం భాద్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు నిందితునికి వెంటనే శిక్ష పడేలా చూస్తామని ప్రభుత్వం పిల్లలకు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాకాల చెరువు నుండి సాగు నీరును
## విడుదల చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్ష పతి



నర్సంపేట(గౌతమ్ న్యూస్): పాకాల ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరు అందిస్తాం ం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల చెరువు కింద ఖరీఫ్ , రబీ రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈరోజు యాసింగి ఖరీఫ్ పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములను లేపి నీటి విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న హనుమాన్ కట్ట మైసమ్మలకు పూజలు నిర్వహించి అనంతరం తూముల ద్వారా విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా లిదొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు ఏదైతే పాఖల ఆయకట్టు కింద ఉన్న రైతులకు నార్లు పోయుటకు నీటిని ఈ రోజు విడుదల చేశామని అన్నారు ఇప్పుడు ఈ యొక్క పాఖాల నీటి సామర్థ్యం 18 అడుగుల వరకు ఉన్నది సకాలంలో వర్షాలు పడి ఈ మాసంలోనే వర్షాలు సమృద్ధిగా కురిసి మత్తడి పడి రైతులకు రెండు పంటలకు నీరు అందించేందుకు అవకాశం కల్పించాలని అమ్మవారిని కూడా వేడుకోవడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# నైనీ బొగ్గు బ్లాకు ప్రారంభానికి సహకరించండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
### నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాం: ఒడిశా సీఎం మోహన్ చరణ్ మంజీ
### వెంటనే చర్యలు చేపట్టండి అంటూ అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): తెలగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో నైనీ బొగ్గు ఉత్పత్తి సాకారం పర్యటనలో పాల్గొన్న ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ 2015లో సింగరేణి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సహకరించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒడిస్సా సీఎంను కోరగా ఆయన వెంటనే స్పందించారు. నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని ఒడిస్సా సీఎం భరోసా ఇవ్వడం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. నైని బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరెందుకు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారుల బృందంతో కలిసి ఒడిస్సా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. నాడు అందచేసిన వినతి పత్రాల ను



అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైని బ్లాక్ లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా గతంలోనే విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకు లో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిస్సా సీఎంకు వివరించారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్లో ఉంది, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని వివరించారు. నైని బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం మూలంగా ఒరిస్సా రాష్ట్ర యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో 600 కోట్ల వరకు ఒరిస్సా సర్కార్ కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దేశంలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వ సంస్థ సింగరేణి మనుగడకు నైనీ బొగ్గు గనులు అత్యంత ఆవశ్యకమని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ మేరకు అన్ని వివరాలతో కూడిన లేఖను ఒడిస్సా సీఎంకు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విన్నపం తో ఒడిస్సా సీఎం వెంటనే స్పందించారు. నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి బృందానికి స్పష్టం చేశారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని స్థానికంగా ఉన్నత అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తిని వీల్కైనంత త్వరలోనే ప్రారంభించే అవకాశాలు నెలకొన్నాయి. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి ఆలస్యం కలిగిస్తున్న అంశాలపై ఒడిస్సా సీఎంతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వెంటనే పూర్తయినట్లైతే మరో మూడు నెలల్లోపే సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తుందని, దీనికి పూర్తి సహకారం అందించాలని కోరారు. దీనికి ఒడిశా ముఖ్యమంత్రి పూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాల పై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నైని బొగ్గు బ్లాక్ ప్రారంభానికి సంబంధించి ఐదు అంశాలు ప్రధానమైనవి ఇలా ఉన్నాయి...

ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగే నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థకు గొప్ప వరం లాంటిది. 2015లో ఈ బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకు కేంద్ర బొగ్గు శాఖ కేటాయించినప్పటికీ పలు రకాల అనుమతుల విషయంలో ఇప్పటివరకు తీవ్ర జాప్యం జరిగింది. సింగరేణి సంస్థ నుండి ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు కావలసిన పత్రాలను సమర్పించడం, చెల్లించాల్సిన సొమ్మును జమ చేయటం జరుగుతూనే ఉంది.. ఈ నేపథ్యంలో గని అటవీ భూమి సేకరణకు సంబంధించి స్టేజీ-1 ,స్టేజీ-2 అనుమతులు కూడా లభించాయి. 1. స్టేజీ-2 అనుమతుల్లో భాగంగా సింగరేణి సంస్థకు కేటాయించిన 783.27 హెక్టార్ల అటవీ భూమినీ సింగరేణికి కేటాయించే ముందు ఆ స్థలంలో ఉన్న చెట్ల లెక్కింపు జరగాల్సి ఉంది. చెట్ల లెక్కింపు తర్వాత ఆ చెట్లను తొలగించి భూమిని సింగరేణి సంస్థకు ఆ రాష్ట్ర అటవీశాఖ అప్పగించాల్సి ఉందని, కనుకు తక్షణమే ఒడిశా రాష్ట్ర అటవీ శాఖ ఈ పనిని పూర్తి చేసి భూమిని అప్పగించేలా ఆదేశించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2. 2. నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఒక గ్రామాన్ని తరలించాల్సి ఉండగా ఆ గ్రామస్తులకు చెల్లించాల్సిన ఆర్ అండ్ ఆర్ తదితర అంశాలపై చర్చించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రిహాబిలిటేషన్ కమిటీ సమావేశం జరగవలసి ఉంది. దీనిని తక్షణమే నిర్వహించాలని, కమిటీలో నిర్ణయించిన పునరావాస కార్యక్రమాలను మరియు ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ చేపడుతుందని వివరించారు. దీనికి కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. 3.3. నైనీ బొగ్గు బ్లాక్ కు మొత్తం 912.79 హెక్టార్ల భూమి అవసరమైనప్పటికీ దీనిలో ప్రభుత్వ భూమి కేవలం 17.69 హెక్టార్లు మాత్రమే. ఈ భూమిని కూడా తక్షణమే సింగరేణి సంస్థకు బదలాయిస్తూ నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. 4. 4. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అయ్యే బొగ్గును అతి సమీపంలో ఉన్న జరపడ అనే రైల్వే సైడిరగ్ ద్వారా రవాణా చేయాలని సింగరేణి సంస్థ నిర్ణయించింది. దీనికి సంబంధించి రవాణా కాంట్రాక్టు కూడా ఖరారు చేసింది. అయితే నైనీ బొగ్గు బ్లాక్ కు పక్కనే ఉన్న చండీ పడ అనే గ్రామం నుండి జరపడ సైడిరగ్ వరకు ఉన్న ఇరుకు ఆర్ అండ్ బి రోడ్డును విస్తరణ జరిపి మరియు బలోపేతం చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి సంస్థ ఇప్పటికే 35.23 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి శాఖకు చెల్లించింది.అయిన పనులు ప్రారంభం కాలేదు. కనుక ఈ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోరారు. దీనికి కూడా ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 5. 5. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి జరగాలంటే హై టెన్షన్ విద్యుత్ అవసరం ఉంది. దీనికి సంబంధించి జరపడ నుండి చండి పడ వరకు హై టెన్షన్ విద్యుత్తు లైను నిర్మాణం కోసం సింగరేణి సంస్థ ఇప్పటికే 9.35 కోట్ల రూపాయలను 2022 సంవత్సరంలోనే చెల్లించి ఉంది. ఈ పనులు కూడా ఇంకా ప్రారంభం కాలేదు. కనుక వెంటనే ఈ విద్యుత్తు లైను నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది. 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కర్మాగార ఏర్పాటుకు సహకరించండి నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు వినియోగించాలన్న నిబంధన ఉన్న కారణంగా నైనీ బ్లాకుకు సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600(2ఇ800) మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల కేటాయింపు మరియు ఇతర అనుమతులు కూడా మంజూరు చేయాలని ఇదే సమావేశంలో భట్టి విక్రమార్క కోరగా దానికి కూడా ఒడిశా ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు. పై అంశాలపై ఒడిశా ముఖ్యమంత్రి అక్కడే ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర శాఖల ఉన్నతాధికారులను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఇంధన శాఖా ఓ.యస్.డి సురేందర్ రెడ్డి సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్, పా ఎన్ వి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నైని బొగ్గు గనుల బ్లాక్ ను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే అగస్తి బొగ్గు గని ప్రారంభానికి పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే, నిర్వాసితులతో భేటీ

పూర్తి సహకారం అందిస్తామన్న ఆ ప్రాంత ఎమ్మెల్యే అగస్తీ బెహరా

ఒడిస్సా రాజధాని భువనేశ్వర్ లో ఆ రాష్ట్ర సీఎం మోహన్ మాంజీ తో భేటీ ముగిసిన అనంతరం.. 140 కిలోమీటర్ల దూరంలోని నైనీ ప్రాంతానికి డిప్యూటీ సీఎం రోడ్డు మార్గంలో తన బృందంతో కలిసి పర్యటించారు. దాదాపు 950 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న నైనీ బొగ్గు బ్లాకు ప్రదేశాన్ని, ఆ ప్రాంతానికి ఉన్న రోడ్డు రవాణా సౌకర్యాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించడం భట్టి విక్రమార్క మల్లు పర్యటన ఉద్దేశం. ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వివరించారు. ఏడాదికి కోటి టన్నుల బొగ్గును ఇక్కడి నుండి ఉత్పత్తి చేయవచ్చని, నాణ్యమైన బొగ్గు ఇక్కడ లభిస్తుందని, సింగరేణి సంస్థకు ఇది ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాకు విస్తరించి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ (ఛెండిపడ) ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరా కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అగస్తి భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. సింగరేణి సంస్థ చేపట్టనున్న నైనీ బొగ్గు బ్లాక్ కు తన తరపున తన నియోజకవర్గ ప్రజల తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ చేపట్టే మైనింగ్ వల్ల స్థానికులకు ఉపాధితోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ, డివిడెండ్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని భరోసా ఇచ్చారు. ఎక్కడ భవనాలు నిర్మించాలి, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలను నైనీ ప్రాంతంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నిర్వాసితులతో డిప్యూటీ సీఎం చర్చించారు.

## రాజముండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల దందా
## డాక్టర్ ఉప్పాటి జ్యోతి కిరణ్ కిలక పాత్ర అంటున్న బాధితులు



నందిగామ (గౌతమ్ న్యూస్): అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వార్నింగ్ .పలుకేసుల్లో నిందితుడిగా ఉన్న డాక్టర్ ప్రాణాల కోసం పోరాడుతున్న ఎయిడ్స్ పేషెంట్స్ వ్యాపారం చేస్తే ఊరుకోము అంటున్న హ్యూమన్ రైట్స్ .ఇలాంటి డాక్టర్ లను ఉరితీయాలి కులసంఘాల రాజముండ్రి ప్రభుత్వం ఎయిడ్స్ పేషెంట్స్ కోసం ఇస్తున్న మందులను మా టీమ్ తో డోర్ డెలివరీ చేస్తాను దానికి 20000 ఇస్తే చాలు అని వచ్చే రోగులతో మాట్లాడుతూ డబ్బులు లేని యెడల టాబ్లెట్స్ స్టాక్ లేదు వచ్చాక చెప్తం అని పేషెంట్స్ ను ఇబంది పెడుతున్నారు అని కొంత మంది ఎయిడ్స్ పేషెంట్స్ తమ బాధలను వ్యక్త పరిచారు సమాజంలో చెప్పుకోలేని జబ్బుతో పోరాడుతుంటే ఇలా డబ్బులకోసం వేధిస్తుంటే మా భాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియటం లేదు అని రోగులు కన్నీరు మున్నీరయ్యారు ఇలా ఇందులో డాక్టర్ ఉప్పాటి జ్యోతి కిరణ్ ప్రధాన పాత్రా మిగిలిన ముగ్గురు అమ్మాయిలు కిరణ్ ఆదేశాలు పాటిస్తారు అని రోగులు వెల్లడించారు . పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టొచ్చుగా అని మా ప్రతినిధి ప్రశ్నిస్తే సమాజం లో చెప్పుకోల

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి
## కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి
### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ ఆఫీసర్స్,స్టేషన్ రైటర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు,రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదు అయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,భద్రాచలం సీఐ సంజీవరావు,దుమ్ముగూడెం సీఐ అశోక్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఇల్లందు సీఐ సత్యనారాయణ,అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటిలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శంషాబాద్ (గౌతమ్ న్యూస్): రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హస్తం పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. తాజా చేరికతో మొత్తం 8 మంది కాంగ్రెస్‌లో చేరినట్టయింది. కాగా మరో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యానించారు. త్వరలో బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాబోతోందని అనడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. సిటీలోని ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట(గౌతమ్ న్యూస్): నేడు నర్సంపేట పట్టణంలోని పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో దేవాలయంలో నిర్వహిస్తున్న పూజలకు లిముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారి ఆశిస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 12 - జూలై - 2024

## పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి వరంగల్ జిల్లా నాయకులు డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** నర్సంపేట పట్టణంలో ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి వనభోజనాల జాతర సందర్భంగా ముదిరాజ్ కుల సంఘ పెద్దల ఆహ్వానం మేరకు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ లో ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రజల సుఖ సంతోషాలతో, ఆరోగ్యాలతో బాగుండాలని అమ్మవారికి మొక్కుకున్న వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు రాణా ప్రతాప్ రెడ్డి గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, పతాధికారులు, కౌన్సిలర్లు, మండల నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాల్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట న్యూరో హాస్పిటల్ లో ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న డాక్టర్ అమృత్ రెడ్డి





నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** చంద్రయపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన ఓదమ్మా మోకాళ్ళ నొప్పుల కోసం వెళ్లిన ఎల్లమ్మకు నర్సంపేట న్యూరో హాస్పిట లో ఇంజక్షన్ వేయగా ఏసిన ఐదు నిమిషాలకే మృతి చెందింది ఈ సంఘటన శుక్రవారం రోజున సుమారు 5 గంటలకు జరిగింది ట్రీట్మెంట్ రాని డాక్టర్లు హాస్పిటల్ పెట్టవద్దని అక్కడికి వచ్చిన ప్రజలు అన్నారు ఇలాంటి హాస్పిటల్ కి ప్రజలు ఎవ్వరు వెళ్లవద్దని అన్నారు ఇలాంటి వారిపై గవర్నమెంట్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు

## హైదరాబాద్ లో ఘనంగా అనంతగిరి లిస్పి జన్మదిన వేడుకలు



మరిపెడ **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల మున్సిపాలిటీ కేంద్రంనికి చెందిన (అనంతగిరి వెంకన్న) కూతురు అనంతరిగి లిస్పి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి వెంకన్న.అనంతరిగి హరిత. అనంతగిరి అయ్యన్.అనంతగిరి ప్రమీల. తిమ్మిడి రంజిత్. చిన్నపాక అరుణ్. చిన్నపాక సోమ్మయ్య. చిన్నపాక అచ్చమ్మ. గంగుల జగన్. గంగుల ఉమా. గంగుల పల్లవి. తదితరులు పాల్గొన్నారు.

## పాఖాల సరస్సు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి



ఖానాపురం**(గౌతమ్ న్యూస్):** ఖరీఫ్ వరి పంట సాగుకు గాను పాఖాల సరస్సు నీటిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారంగా లాంఛనంగా విడుదల చేశారు. అంతకుముందుగా పాఖాల కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పాఖాల ఆయకట్టు కింద ఖరీఫ్ పూర్తిగా సాగై పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. రైతులకు ఏవిధంగా ఇబ్బందులు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి గత వేసంగిలో పంటకు నీరందించామని గుర్తు చేశారు. అదే తరహాలో భవిష్యత్తులో కూడా రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో దీర్ఘకాలిక ప్రణాళికలు రచించి, తూములు మరమ్మతులు చేయించి, ప్రతి నీటిబొట్టును కూడా ఆదా చేసి రైతులకు అండగా ఉంటామని అన్నారు. పాఖాల ప్రపంచంలోనే కాలుష్య రహిత సరస్సుగా 7వ స్థానంలో ఉన్నదని, దీనిని మరింత అభివృద్ధి పరచి, మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపెల్లి రవీందర్ రావు ,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ శాఖమూరిహరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ , పార్వతి,రజినిభారతి,వెంకటప్రసాద్ ,వల్లె శ్రీనివాస్ ,ఎల్ధి శ్రీనివాస్ , పలువురు నాయకులు, ఐబీఅధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏబీవీపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో

## వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి



నర్సంపేట (గౌతమ్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్నటువంటి 7000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతు ఎన్నికల ముందు విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి పేద విద్యార్థుల ఓట్లు దన్నుకొని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెఆడ్డి గద్దెనెక్కి అదికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ఎటువంటి న్యాయం చేయలేదనీ మండి పడ్డారు.ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్నటువంటి 7000 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేశ్,బెల్లం కార్తిక్ మరియు ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేశ్, వర్ధన్నపేట నగర కార్యదర్శి గౌరుకంటీ శివ మని కార్యకర్తలు కిరణ్, శశి, చందు,గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపీలో వైఎస్సార్ లేరు, జగన్ పార్టీని ఏపీ ప్రజలు గోతిలో పాతేశారు



వైసిపిలో వైఎస్ రాజశేఖర రెడ్డి గారు లేరు, వైసిపి అంటే యువజన శ్రామిక రైతు పార్టీ... ఆ పార్టీలో రాజశేఖర రెడ్డి గారు లేరు అంటూ చెప్పారు ఏపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాలకు తూట్లు పొడిచిన వైసిపిని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు గోతిలో పాతేశారని సంచలన వ్యాఖ్యలు చేసారు. కనుక వైసిపిలో వైఎస్సార్ లేరని మరోసారి గట్టిగా చెబుతున్నా అంటూ వెల్లడించారు షర్మిల. ఆమె మాట్లాడుతూ.. "వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ వ్యక్తి ... వైసీపీకి రాజశేఖర్ రెడ్డి గారికి సంబంధం లేదు. వైఎస్ఆర్ గారు నీతి, నిజాయితీ, నిబద్ధత ఉన్న కాంగ్రెస్ పార్టీ వ్యక్తి. టీడీపీ నేతలు, కార్యకర్తలకు ఇదే హెచ్చరిక. వైఎస్ఆర్ విగ్రహాలను ధ్వంసం చేస్తే ఊరుకునే ప్రసక్తిలేదు. మరోమారు ఇలాంటి సంఘటనలు జరిగితే అక్కడే భైఠాయించి ధర్నా చేస్తా. ఇలాంటి హత్య, కక్ష, గుండా రాజకీయాలు వైసీపీ చేసిందనే ప్రజలు ఘోరంగా వైసీపీని ఓడించారు. మళ్లీ అదే పరిస్థితి రాకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు చూసుకోవాలని హెచ్చరిస్తున్నాను." అని చెప్పారు.

# ఇది ప్రెస్ క్లబ్బా...! మార్చురీ వాహనాల అడ్డానా....!

### మూతబడ్డ ప్రెస్ క్లబ్...! ప్రారంభం ఎప్పుడు అని ఎదురుచూస్తున్న జర్నలిస్టులు....!

### మార్చురీ వాహనాలకు అడ్డాగా మానుకోట ప్రెస్ క్లబ్....




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా ప్రెస్ క్లబ్ పేరుకే ఉన్నది కానీ ఇప్పటివరకు ఆ ప్రెస్ క్లబ్ సభ్యత్వం గాని, సమావేశం గాని, కనీసం ఒక కమిటీ గాని లేదు. చిన్న చిన్న




మండలాల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాట్లు జరుగుతూ ఉంటే జిల్లా ఏర్పడి 8 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుని ఎన్నిక ఏర్పాట్లు జరగక పోవడం శోచనీయం. గత ప్రభుత్వ హయాంలో మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్సీ తక్కేలపల్లి రవీందర్ రావు సహా మాజీ ఎంపీ కవిత సహాయం చేయడానికి అందరూ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కానీ దీనిపై ఇప్పటివరకు చర్చ జరగకపోవడం వల్ల ఎవరు లబ్ది పొందుతున్నారు ...? ఎవరికి నష్టం వాటిల్లుతుంది. అంటే లబ్ది గురించి ఆలోచించే విలేకరి కానీ, సంఘ నాయకుడు లేదు కానీ వర్కింగ్ జర్నలిస్ట్ లకు చాలామందికి అన్యాయం జరుగుతుంది. అంతమంది ప్రజా ప్రతినిధులు నిధులు విడుదల చేస్తామని చెప్పిన ప్రెస్ క్లబ్ ఏర్పాట్లు ముందుకు కదలక పోవడం వెనుక జర్నలిస్ట్ సంఘాల నాయకుల మధ్య ఐక్యత లోపం స్పష్టంగా కనిపిస్తోంది. లేక ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఎన్నిక జరిగితే జర్నలిస్ట్ సంఘ అధ్యక్షునిగా వచ్చే మామూళ్లు రావని ఎవరికి వారు దూరంగా ఉంటున్నారా...? ఇదంతా ఒక ఎత్తుఅయితే ఆ ప్రెస్ క్లబ్ గురించి ఆలోచించే విలేకరి ఒకరు లేకపోవడంతో ప్రెస్ క్లబ్ జాగాలో గవర్నమెంట్ హాస్పిటల్ అంబులెన్స్, మార్చురీ వాహనాలు సహా హాస్పిటల్ కి వచ్చే పేషంట్ ల వాహనాలు సైతం ఈ స్థలంలోనే పార్కింగ్ చేస్తున్నారు. ఇందుకు మరో ముఖ్యకారణం ఈ విషయం పై ప్రశ్నించే ఒక్క విలేకరి కూడా లేకపోవడం. ఇప్పటికైనా మానుకోటలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఎన్నిక ఏర్పాట్లు చేస్తారా....? లేదా చూడాలి మరి.....! దీనికి జర్నలిస్ట్ సంఘాలు అన్ని ఒకే తాటి పైకి వస్తాయా...? ప్రతి ఒక జర్నలిస్ట్ సంఘం నాయకుడు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడేనా....? ప్రెస్ క్లబ్ గురించి ఆలోచించే వారు ఉన్నారా...? జర్నలిస్టు సంఘ నాయకులంతా ఒక తాటిపైకి వచ్చి దీనిపై ఆలోచించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ కోరుకుంటున్నారు.

# రైతుబంధు పథకం సొమ్ము రికవరికి మేడ్చల్ కలెక్టర్ ఆదేశాలు

### జిల్లాలో 33 ఎకరాల భూమిలో 1981లోనే లే-అవుట్ అయినా గత ఐదేళ్లలో పథకం కింద రూ.17 లక్షలు లబ్ధి




మేడ్చల్, (గౌతమ్ న్యూస్): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 33 ఎకరాల వ్యవసాయేతర భూమికి రైతుబంధు సాయం దక్కింది! ఒక సీజన్‌లో కాదు.. ఏకంగా ఐదేళ్లు! దీనిపై ఫిర్యాదు రావడంతో ఆ సొమ్ము రికవరీకి ఆ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఘట్కేసర్ మండలం పోచారం గ్రామంలో మోత్కుపల్లి యాదగిరి రెడ్డి అనే వ్యక్తికి సర్వే నంబర్లు- 38, 39, 40 లో ఉన్న 30 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని 1981లోనే లే అవుట్లుగా అమ్ముకున్నారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు వచ్చింది. దీనిపై చర్యలు తీసుకోవాలని గత జూన్ నెల 29న ఘట్కేసర్ తహసీల్దారుకు ఆదేశాలు జారీచేశారు.రైతుబంధు కింద తీసుకున్న రూ. 16.80 లక్షలను రెవెన్యూ రికవరీ చట్టం కింద వసూలుచేయాలని, అలాగే తహిసీల్దార్ లాగిన్‌లో 'ఎల్ఎన్' మాడ్యూల్ లో సదరు భూమిని వ్యవసాయ విభాగం నుంచి వ్యవసాయేతర విభాగానికి మార్చాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. కాగా ఈ ఉత్తర్వులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మరి.. రాష్ట్రమంతటా ఇదే పద్ధతిని అనుసరిస్తారా? అనే చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వ వర్గాలు మాత్రం ఈ తరహా నిర్ణయం ఏమీ తీసుకోలేదని స్పష్టంగా చెబుతున్నాయి.

#### సాగుచేయని భూములకు సుమారు 26 వేల కోట్లు

గత ప్రభుత్వం రైతుబంధు పథ?కం అమలుచేసే క్రమంలో ఎలాంటి షరతులు విధించలేదు. ధరణి పోర్టల్‌లో వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న భూములన్నింటికి రైతుబంధు నిధులు పంపిణీ చేసింది. మొత్తం 12 విడతల్లో కలిపి రూ. 80,458 కోట్ల నిధులు రైతుబంధు పథ?కంపై ఖర్చు చేసింది. ఇందులో సాగుకు యోగ్యంలేని భూములు, రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, రియలెస్టేట్ వెంచర్లకు రూ. 25,672 కోట్లు పంపిణీచేసినట్లు ఈ ప్రభుత్వం లెక్కలు తేల్చింది. ఇంత ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని వెల్లడించింది. అయినా ఈ సొమ్మును రికవరీచేసే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా వెల్లడించాయి.

# రాష్ట్ర ఆదాయం పెంచడంపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి!



హైదరాబాద్ ,(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచడంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రే టేషన్లు, రవాణా శాఖల ఉన్నతాధికారులతో సీఎం దాదాపు నాలుగు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. ఆదాయం పెంచేందుకు వీలైనన్ని సంస్కరణలు తీసుకురావాలని అధికా రులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రతిపాదించిన మేరకు ఆదాయం రావాలంటే ఆయా శాఖలు లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయా లని స్పష్టం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరగాలని, పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని సూచిం చారు సీఎం రేవంత్ రెడ్డి. వార్షిక లక్ష్యానికి అనుగుణం గా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను రూపొందించు కుని, ఆ లక్ష్యాలను చేరుకో వాలన్నారు. ఆదాయం వచ్చే వనరులపై, పన్నుల వసూళ్లపై అధికారులు నిక్కచ్చిగా ఉండాలని స్పష్టంచేశారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునర్వ్యవ స్థీకరించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని సీఎం రేవంత్ అభిప్రాయ పడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే నెల నెలా లక్ష్యాలను నిర్దేశించుకొని రాబడి సాధించాలన్నారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్షి స్తానని... ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమ వుతారని చెప్పారు.

## చంద్రబాబు సూచనతో మరో ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి..




బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్కో ఎమ్మెల్యే మెల్లగా జారుకుంటున్నారు. రోజుకో ఎమ్మెల్యే పార్టీ మారుతున్నారు. ఇప్పటికే 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సైతం కాంగ్రెస్ గూటికి చేరారు. ఆయన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ప్రకాష్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తాజాగా మరో ఎమ్మెల్యే పార్టీ మారడానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సైతం కాంగ్రెస్ గూటికి చేరడానికి రెడీ అయ్యారని సమాచారం. ఆయన గత ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ దారుణంగా ఓడిపోవడం, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరితినే మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈక్రమంలోనే అరికెపూడి గాంధీ శనివారం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కానున్నారని తెలుస్తోంది. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు చేరాతరనే దానిపై స్పష్టత లేదు. ఒకవేళ అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరితే మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆయన వెంటే వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక ఏపీ సీఎం చంద్రబాబు పాత్ర ఉందనే ప్రచారం జరుగుతోంది. అరికెపూడి గాంధీ తొలుత టీడీపీలో పని చేశారు. రాష్ట్రంలో టీడీపీ కనుమరుకు కావడంతో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇక ఇటీవల ఏపీలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబు తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలైన ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ చంద్రబాబుతో భేటీ అయ్యారు. చంద్రబాబుతో భేటీ అయిన కొద్ది రోజులకే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఇప్పుడు అరికెపూడి గాంధీ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సన్నద్ధం అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక చంద్రబాబు హస్తం ఉందనే ప్రచారం జరుగుతోంది.

## పవన్ విజ్ఞప్తికి కేంద్రం ఓకే..!!




కేంద్ర ప్రభుత్వం వద్ద తనకు ఉన్న పట్టును మరోసారి నిరూపించుకుంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం. తన డిమాండ్‌ను నెరవేర్చుకుంది. కేరళ క్యాడర్‌కు చెందిన తెలుగు ఐఏఎస్ అధికారి మైలవరపు కృష్ణతేజను ఏపీకి రప్పించుకోగలిగింది. ప్రస్తుతం త్రిశూర్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న కృష్ణతేజ డెప్యూటేషన్‌పై ఏపీకి వెళ్లడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ అంగీకరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆమోదముద్ర వేసింది. ఆయనకు పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. ఈ శాఖ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధీనంలో ఉంది. పంచాయతీ రాజ్‌తో పాటు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలు ఆయన వద్దే ఉన్నాయి. ఆయా శాఖలన్నీ కూడా కీలకమైనవే. ఈ నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ బాధ్యతలను కృష్ణతేజకు అప్పగిస్తారని తెలుస్తోంది. గుంటూరు జిల్లాకు చెందిన కృష్ణ తేజ మైలవరపు 2015 బ్యాచ్‌కు చెందిన కేరళ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. అంతకు ముందు అలప్పుజ డిప్యూటీ కలెక్టర్‌గా, కేరళ పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెటక్టర్‌గా పని చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిపై ఆయనకు గట్టిపట్టు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఆయనను ఏపీకి రప్పించినట్లు తెలుస్తోంది. పంచాయతీ రాజ్ శాఖతో పాటు పవన్ కల్యాణ్ వద్ద ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా కృష్ణ తేజ అపాయింట్ అవ్వొచ్చు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్‌కు రెండు మూడు రోజుల్లో రిపోర్ట్ చేయనున్నారు. ఆ వెంటనే ఆయన నియామకానికి సంబంధించిన జీఓ వెలువడుతుంది.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## ఆర్ అండ్ బీ శాఖపై సీఎం సమీక్ష..
# రోడ్ల దుస్థితి చర్చ.. కీలక ఆదేశాలు




ఓవైపు క్షేత్రస్థాయిలో పర్యటనలు.. మరోవైపు.. వివిధ శాఖలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఇక, ఈ రోజు ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష చేశారు.. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం.. రోడ్ల దుస్థితిపై ఈ సమావేశంలో చర్చించారు.. రోడ్ల పరిస్థితిపై ఆరా తీశారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని సీఎం చంద్రబాబుకు చెప్పారు అధికారులు. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు.. గత ప్రభుత్వ తీరుతో ఇప్పుడెవరూ ముందుకు రావడం లేదని సీఎంకు వివరించారు అధికారులు. గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరం అని సీఎం దృష్టికి తీసుకెళ్లారు ఆర్ అండ్ బీ అధికారులు.. అయితే, అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదు అని మండిపడ్డ ఆయన.. వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారు. ఈ పరిస్థితిని మార్చేలా పనులు మొదలు కావాలని స్పష్టం చేశారు.. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలి.. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతల సమస్య ఉంది. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## స్మృతీ ఇరానీ పట్ల అసహ్యంగా ప్రవర్తించొద్దు..
## కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి..



మాజీ కేంద్రమంత్రి స్మృతీ ఇరానీపై అవమానకరమైన పదజాలం, అసహ్యంగా మాట్లాడటం మానుకోవాలని ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన మద్దతుదారులకు, కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను అవమానించడం బలహీనకు సంకేతమని, బలం కాదని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. యూపీ అమేథీ నుంచి ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో స్మృతీ ఇరానీ, కాంగ్రెస్ నేత కిషోరీ లాల్ శర్మ చేతిలో 1,67,196 ఓట్ల తేడాతో ఓడిపోయారు. "జీవితంలో గెలుపు ఓటములు జరుగుతాయి. శ్రీమతి స్మృతి ఇరానీ లేదా మరే ఇతర నాయకుడి పట్ల అవమానకరమైన పదజాలం ఉపయోగించడం మరియు అసహ్యంగా ప్రవర్తించడం మానుకోవాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. ప్రజలను అవమానించడం మరియు అవమానించడం బలహీనతకు సంకేతం, బలం కాదు" అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. అంతకుముందు 2019 ఎన్నికల్లో స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ అమేథీ స్థానం నుంచి 55,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ సమయంలో కేరళలోని వయనాడ్ నుంచి గెలుపొందారు. ఈ సారి 2024 ఎన్నికల్లో యూపీ రాయ్‌బరేలీ, కేరళ వయనాడ్ నుంచి పోటీ చేసి రాహుల్ గాంధీ భారీ విజయం సాధించారు. తరువాతి పరిణామాల్లో వయనాడ్ స్థానాన్ని వదులుకున్న రాహుల్ గాంధీ, అక్కడ నుంచి సోదరి ప్రియాంకా గాంధీని బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు.

## ఆ రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు



రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇవాళ వనపర్తిలో నిర్వహించిన పంట పెట్టుబడి పథకం రైతు భరోసాపై నిర్వహించిన సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గతంలో 4 గోడల మధ్య కూర్చొని నిర్ణయాలు తీసుకుకున్నారని విమర్శించారు. కొండలు, గుట్టలు, భూస్వాములు, లేఔట్, ఫాంహౌస్ లకు రైతుబంధు పెట్టుబడిని ఇచ్చారని ఆయన ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల మధ్యకు పోయి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. 10 ఎకరాల వారికి, ఐటీ రిటర్న్, ఐటీ చెల్లించే వారికి ఇవ్వరని ప్రతిపక్షాలు రైతులను భయపెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారెవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి అన్నారు. రైతులు, కౌలు రైతులు ఇలా అందరి దగ్గర అన్ని రకాల సూచనలు తీసుకుని రైతులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. రైతు భరోసా పై ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజల, రైతు సంఘాల నుంచి మంత్రివర్గ ఉప సంఘం అభిప్రాపయాలు సేకరిస్తుందని ఆయన తెలిపారు.

## 1978 తర్వాత తొలిసారిగా..
## జులై14న తెరచుకోనున్న జగన్నాథుని రత్న భాండాగారం..



ఒడిశాలోని పూరీలో ఉన్న శ్రీ జగన్నాథ దేవాలయంలో ఎంతో ప్రసిద్ధిచెందింది. గత కొన్నిరోజులుగా ఈ ఆలయం పేరు వార్తల్లో నిలిచింది. పూరీ జగన్నాథుని రథయాత్రలో అనేక అపశ్రుతులు చోటుచేసుకున్నాయి. చాలామంది భక్తులు గాయాలపాలయిన సంగతి తెలిసిందే. ఇక, మరోసారి ఈ జగన్నాథుని ఆలయం వార్తల్లోకెక్కింది. పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని జులై 14వ తేదిన తెరవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ భాండాగారం ఎంతో రహస్యమైన గది. ఇందులో అనేక అమూల్యమైన అభరణాలున్నాయని సమాచారం. ఈ భాండాగారంలోని ఐదు పెట్టెల్లో ఉన్న అమూల్యమైన ఆభరణాలను లెక్కించేందుకే ఈ నెల 14న దీనిని తెరవబోతున్నారు. ఆ సమయంలో అనుసరించవలసిన మార్గదర్శకాలను అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. 1978 తర్వాత తొలిసారిగా ఈ రత్న భాండాగారాన్ని తెరవబోతున్నారు. అయితే, చాలా సందర్భాల్లో ఈ రత్నభాండాగారాన్ని తెరిచేందుకు ప్రయత్నించినా పాముల భయంతో చాలామంది లోపలకి వెళ్లలేపోయారు. అయితే పురాతన దేవాలయాల్లోని ఖజానాలకు పాములు కాపలా ఉంటాయనే నమ్మకం ఇంకా నెలకొని ఉండడంతో ఇందులో వెళ్లేందుకు చాలామంది భయపడుతున్నారు. గతంలో రాజులు, భక్తులు సమర్పించిన అనేక బంగారు, వజ్ర, రత్నాభరణాలు ఈ రత్నాభాండాగారంలో ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. వీటి ధర వెలకట్టలేదని కూడా చాలామంది అంచనా వేస్తున్నారు. అటువంటి అత్యంత విలువైన ఆభరణాల భద్రతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తడంతో ఈ రత్నాభాండగారాన్ని తెరిచేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే, గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు భాండాగారం తలుపులు తెరిచేందుకు 2018 ఏప్రిల్ 4వ తేదిన నిపుణుల బృందం వెళ్లింది. ఆ రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలకు వెళ్లలేక నిపుణుల బృందం వెనుదిరిగింది. ఇక, సారి అధికారులు అన్నీ ప్రణాళికలతో ఈ రహ్యసగదిని తెరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కార్యకర్తలు పల్లకీలు మోయాల్సిందేనా..



రాజకీయాల్లోకి యువత రావాలని పిలుపునిస్తున్న కురువృద్ధ రాజకీయ నేతలకు నైతిక విలువలు కొరవడినాయి. 70 నుంచి 80 ఏండ్ల వయసులోనూ 50 ఏండ్ల రాజకీయ జీవితంలో ఉన్నత పదవులు అనుభవించిననూ కోరికలు తీరని మనిషిలాగా వ్యవహరిస్తున్నారంటే శోచనీయం. చీమలు పెట్టిన పుట్టలు పాములు ఆక్రమించినట్టుగా కురువృద్ధ రాజకీయ నేతలు ఆక్రమిస్తున్నారు. గత ప్రభుత్వంలో చేరినప్పుడు ఏ మేరకు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందో... ఏపాటి నిధులు తెచ్చారో చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేకున్నా ప్రస్తుతం తాము నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రభుత్వంలో చేరుతున్నట్టు ప్రజలను మోసం చేస్తున్నారు.

### విలువలు పడిపోతున్నాయి అంటూనే..

పదవుల కోసం... పరపతి కోసం... గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికి కురువృద్ధ రాజకీయ నేతలు అధికార పార్టీలోకి క్యూ కడుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా యువత పాత్ర కీలకం. అదే యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ అయినా అవకాశవాద రాజకీయాలు చేస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత పదవులు అనుభవించిన కురువృద్ధులు నేడు మరో పార్టీ అధికారంలోకి రాగానే ఆ ప్రభుత్వంలోనూ వారే చక్రం తిప్పడానికి పావులు కదుపుతున్నారు. దీంతో చివరికి ఏ పార్టీ అధికారంలో ఉన్న యువతకు అవకాశాలు కల్పించని పరిస్థితి తెలంగాణలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఎప్పుడైనా అధికార పార్టీతో ప్రత్యక్ష పోరులో నిలబడేది యువతయే. నిన్న మొన్నటి వరకు గత ప్రభుత్వంతో పోరాటం చేసి ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వాతావరణం కల్పించింది యువతనే. కానీ వారికి ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించకపోవడం ఒక ఎత్తు అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు నామినేట్ పదవులు ఇవ్వడానికి సైతం వెనుకాడుతున్నాయి అధికార పార్టీలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రత్యేక రాష్ట్రంలోనూ 10 ఏళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంటే అందులో ఉన్నది ఈ కురువృద్ధులే. కానీ అదే కురు వృద్ధులు రాజకీయ విలువలు రోజురోజుకు పడిపోతున్నాయని ఆక్షేపిస్తుండటం హాస్యాస్పదం.

### కార్యకర్తలను పట్టించుకోరు..

తనకు లేదా తన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇవ్వలేదని, గౌరవం లభించడం లేదని, మంత్రిగా అవకాశం కల్పించలేదని, తాను సూచించిన వారికి నామినేటెడ్ పదవి ఇవ్వలేదని గత ప్రభుత్వంపై ఆక్షేపణలు చేసి బయటకు వచ్చినవారు కొందరైతే, కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీలో చేరితే తమ కుటుంబ సభ్యులకు ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు అవకాశం కల్పించుకోవడానికి, తమకూ ఏ మంత్రి పదవో వస్తుందని చేరుతున్నది మరికొందరు.

ఇలా అవకాశవాదంతో చేరిన వారు రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే ఇందులో ఉంటారనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతం అధికారంలోకి రావడానికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన అట్టడుగు కార్యకర్తలకు న్యాయం జరిగేది ఎప్పుడు? అవకాశవాద రాజకీయాల కోసం కండువాలు మార్చుకునే నేతలకు ప్రాధాన్యత కల్పిస్తే ఎన్నో అవమానాలు, అవహేళనలు, అక్రమ కేసులను ఎదుర్కొన్న కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు శూన్యం అవుతుంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు రేపో మాపో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో తమ సన్నిహితులకే అవకాశం కల్పించడానికి కుట్రలు చేస్తారే తప్ప నికార్సైన కార్యకర్తలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వబోరు. వీళ్ల రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం పెళ్లాం పిల్లల్ని లెక్కచేయకుండా వాళ్లకి జిందాబాద్‌లు కొట్టి వారిని అందలం ఎక్కించిన కార్యకర్త మాత్రం దిక్కు తోచని స్థితిలో అక్కడే ఉండిపోతాడు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ పరిణామాలు చూస్తుంటే అలాగే ఉంది. ఇది ప్రతి పార్టీలో ఉన్న సగటు కార్యకర్త బయటకు చెప్పుకోలేని ఆవేదన. యువతరమా మీ తల్లిదండ్రులు కురువృద్ధ రాజకీయ నేతలను భుజస్కందాలపై మోసి నేల కోరిగారు. నేడు మీరు అదే కురువృద్ధుల వారసుల పల్లకి మోయడానికి తప్ప పదవులు పొందడానికి కాదనే విషయాన్ని గ్రహిస్తారని ఆశిస్తున్నాను.

# రాహుల్ పరిణితి, మోడీకి అసలైన సవాల్..!



మొన్నటి వరకు రాహుల్‌ను పప్పుగా భావించిన బీజేపీకి ఒక్కసారిగా విస్మయం కలిగేలా తన వాగ్ధాటితో పార్లమెంట్‌లో అదరగొట్టారు. 'జూలు విదిల్చిన సింహాన్ని' తలపించారు. గతంలోని తన బలహీనతలను రాహుల్ అధిగమించి ప్రతిపక్ష నేతగా పరిణితి సాధించారు. ఆయన మాటల శైలిలో, భావ వ్యక్తీకరణ రీతిలో స్పష్టమైన ప్రగతి కనిపించింది. నరేంద్ర మోడీ మూడోసారి పదవి చేపట్టిన అనంతరం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మోడీ మొహంలో గతంలోని వర్చస్సు మసకబారింది. మాటల్లో వాడీ, వేడి, పదును తగ్గింది. పైగా ఆయన మాటలు హేతు రహితంగా, పేలవంగా ఉన్నాయి. ఆయనలో మునుపటి ఉత్సాహం, ఊపూ లేదు. మోడీ గెలుపు అంచనాలు, భారీ టార్గెట్ ఊహలు గతులు తప్పాయి. గోదీ మీడియా కల్పిత జోస్యాలు, విజయోత్సాహం, కృత్రిమ హైపులు, ఆర్భాటపు ప్రకటనల రంగులు వెలిసిపోయాయి.

### మూగబోయిన మోడీ ఇండియా కూటమిలో ఉత్సాహం

ఎన్నికల తర్వాత తొలి పార్లమెంట్ సమావేశంలో రాహుల్ గాంధీ విజృంభణతో మోడీ కంఠం మూగబోయింది. ఆయన మాట్లాడుతున్నంత సేపూ మోడీ కళ్లల్లో ఏదో కసి, ఉక్రోషం, సభలో అసహనంతో ఊగిపోవడం కనిపించింది. ఆయన అరుదుగా నవ్వుతారు. కానీ అందులోనూ సహజత్వం కనిపించదు. ఆయన మౌనంగా ఉన్నా ఆయనలో దాగి ఉన్న అశాంతి, విసుగు, అసహనం ఇట్టే ఇతరులకు తెలిసిపోతుంది. అందుకే ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ మైండ్ అని పెద్దలు అంటారేమో. ప్రస్తుత సభలో 'ఇండియా' కూటమిలో ఉన్న ఐక్యత, ఉత్సాహం ద్విగుణీకృతం అయినట్లు కనిపించింది. వారి ఘాటైన సూటి విమర్శలు, లేవనెత్తిన నిత్య ప్రజా జీవన సమస్యలు బీజేపీ నేతలను కలవరపెట్టాయి. కాంగ్రెస్ (భారత్ కూటమి)లో విపక్షంగా గత పదేళ్లలో కనిపించని జవం, జీవం ఉరకలెత్తాయి. లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయా! ప్రజలలో విపక్షాల పట్ల ఆశలు, అంచనాలు చిగుళ్లు తొడిగాయి.

### వాగ్ధాటితో అదరగొట్టిన రాహుల్

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మోడీ, యోగి, అమిత్ షా 'రాజకీయ పోకడల హిందుత్వ సిద్ధాంతంలో గుట్టును విప్పి చెప్పారు. దానిలో హింస, నఫరత్ మర్మాన్ని దేశ ప్రజలకు బహిర్గత పరిచారు. అసలు హిందూ మతం శాంతికి, విశ్వ కల్యాణానికి, సత్యానికి, పేమకు, పరమత సహనానికి, 'అహింస'కు ప్రతిరూపం అని, హిందూ మతానికి...బీజేపీ 'హిందుత్వానికి సంబంధం లేదనీ, బీజేపీ, ఆరెస్సెస్ హిందూ మతానికి ప్రతీకలు కాదని స్పష్టంగా లోక్‌సభలో ఎలుగెత్తి చాటారు. మోడీ, యోగి, అమిత్ షా, హిందూ మతానికి ప్రతీకలు కారనీ, వారిని హిందూ మతోద్ధారకులుగా చెప్పరాదని లోకానికి చాటారు. రాహుల్ తొలి ప్రసంగంలోనే అనూహ్యంగా బీజేపీ మత రాజకీయాలపై బలమైన పంజా విసరడంతో ప్రజల్లో బీజేపీ మతమౌఢ్యంపై ఏవగింపు కలిగింది. గత పదేళ్లలో భారత ప్రజల్లో మతం పేరుతో విభజన విషబీజాలు నాటింది. తరతరాల భావ సమైక్యకతకు, పరమత సహన భావనకు విఘాతం సృష్టించింది.

### గోదీ మీడియాను విశ్వసించక..

బీజేపీ ప్రతి చిన్న విషయాన్ని మతంతో ముడిపెట్టింది. మైనార్టీ మతస్తులను హిందువులు ద్వేషించేలా విస్తృతంగా బహిరంగ సభలో మోడీ ప్రసంగించారు. అందుకే రాహుల్ బీజేపీ మత ఎత్తుగడకు చెక్ పెట్టేలా సభలో ఘాటుగా విమర్శించారు. గోదీ మీడియా మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి బీజేపీకి ఎన్నికల్లో విజయానికి కృషి చేసినా.. ప్రజలు ఈ కుతంత్రాలను అర్థం చేసుకొని ఎన్డీఏకి బ్రేకులు వేశారు. మోదీకి సంపూర్ణ మెజార్టీని తిరస్కరించారు. ఆరెస్సెస్ నేత భగవత్ మొన్నటి ఉపన్యాసంలో సూచనలు, అధికార పత్రిక 'పాంచజన్యం'లో వ్యాసాల సారం మోడీ ప్రవర్తనలో, పార్టీ విధానాలలో మార్పు తెస్తుందా? లేదా అనేది వేచి చూడాలి.

# పిల్లల భవితకు పెద్ద పరీక్ష!




సంస్కరణ అనుకొని తెచ్చినది తీరా సమస్యగా మారడమంటే ఇదే. వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం పదకొండేళ్ళ క్రితం అప్పటి యూపీఏ సర్కార్ తెచ్చిన జాతీయస్థాయి ప్రవేశపరీక్ష 'నీట్' వ్యవహారం చూస్తుంటే అదే అనిపిస్తోంది. పేపర్ లీకులు, ఇతర అక్రమాలు సహా అనేక వివాదాలు ముసురుకున్న తాజా 'నీట్ - యూజీ 2024' వ్యవహారమే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. అవకతవకలకు ఆలవాలమైన జాతీయ పరీక్షా ఏజెన్సీ (ఎన్టీఏ) - కొత్తగా పరీక్ష నిర్వహించాలని కోరుతున్న అభ్యర్థులు - అందుకు ససేమిరా అంటున్న కేంద్రం - సత్వర నిర్ణయానికి బదులు సన్నాయి నొక్కులు నొక్కుతున్న సుప్రీమ్ కోర్ట్... వీటన్నిటి మధ్య నీట్ ఓ అంతులేని కథ. మళ్ళీ పరీక్ష జరపాలని డిమాండ్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తదుపరి విచారణను జూలై 18కి వాయిదా వేస్తున్నట్టు సుప్రీమ్ గురువారం ప్రకటించడంతో ఈ సీరియల్‌కు సశేషం కార్డు పడింది. ఈసారి వైద్యవిద్యలో ప్రవేశాలు ఆశించిన 24 లక్షలమందితో పాటు అర్హత సంపాదించిన 13 లక్షలమంది పరిస్థితి అగమ్య గోచరమైంది. లీక్ కథ బయటకొచ్చి ఇన్ని వారాలైనా, పునఃపరీక్ష మినహా మరో మార్గం కనబడట్లేదు. ఒకపక్క కోర్ట్ నిర్ణయం జాప్యమవుతుండగా... మరోపక్క రీ-టెస్ట్‌పై సంబంధిత పక్షాల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. నిజానికి, ఉత్తరాదిన కొన్ని కేంద్రాల్లో ప్రశ్నపత్రం లీక్ సహా అనేక అక్రమాలు జరిగినట్టు ఇప్పటికే మీడియాలో బాహాటంగా వెల్లడైంది. సాక్షాత్తూ సుప్రీమ్ సైతం లీకేజీ నిజమేనని అభిప్రాయపడింది. కాకపోతే, వ్యవస్థీకృతంగా లీక్ జరిగిందా, ఏ మేరకు ఎలా జరిగింది, భవిష్యత్తులో కట్టుదిట్టంగా పరీక్షల నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారన్న వివరాలు ఇవ్వాలంటూ కేంద్రాన్నీ, ఎన్టీఏనూ జూలై 8న ఆదేశించింది. అందుకు జవాబిచ్చే క్రమంలో కేంద్ర సర్కార్ పాత పరీక్ష రద్దు చేసి కొత్త పరీక్ష పెట్టడం హేతుబద్ధం కాదు పొమ్మంటోంది. అదేమంటే, విస్తృత స్థాయిలో అవకతవకలు జరిగాయనడానికి ఆధారాలు లేవంటూ ఐఐటీ - మద్రాస్ తాజాగా ఇచ్చిన సమగ్ర నివేదికను వత్తాసు తెచ్చుకుంటోంది. సహజంగానే ఎన్టీఏ సైతం కేంద్ర సర్కార్ వాదననే సమర్థిస్తోంది. పైగా, నీట్ ప్రశ్నపత్రం సామాజిక మాధ్యమాల్లో లీకైనట్టు వచ్చిన వీడియోనే ఫేక్ అనేసింది. ఏ విషయంలోనైనా అనుమానాలు రాకూడదు. వస్తే సమూలంగా నివృత్తి చేయాలి. అంతేకానీ అనుమానం పెనుభూతమైన వేళ... పాలకులు, ప్రభుత్వ సంస్థలు భీష్మించుకు కూర్చుంటే ఎలా? పైగా, లక్షలాది విద్యార్థుల భవితతో, వారి కుటుంబాల మానసిక ఆరోగ్యంతో ముడిపడిన అంశాన్ని వారి దృక్కోణం నుంచి సానుభూతితో చూడకపోవడం మరీ ఘోరం. నీట్ ఫలితాల్లో ఏవైనా నగరాల్లో, కేంద్రాల్లో పెద్దయెత్తున విద్యార్థులకు అనుచిత లబ్ధి చేకూరిందా అని తేల్చడం కోసం ఉన్నత విద్యాశాఖ అభ్యర్థన మేరకు ఐఐటీ- మద్రాస్ డేటా ఎనాలసిస్ చేసింది. మంచిదే! 2023, 2024ల్లోని టాప్ లక్షా నలభై వేల ర్యాంకులను ఈ ఎనాలసిస్‌లో భాగంగా విశ్లేషించారట. ఎక్కడా ఏ అక్రమం జరగలేదనీ, టాప్ ర్యాంకులు అన్ని నగరాలకూ విస్తరించాయనీ ఐఐటీ మాట. ఇక్కడే తిరకాసుంది. ప్రత్యేకించి ఈ ఏటి పరీక్షలో కొన్ని కేంద్రాల్లో చేతులు మారిన డబ్బులు, ముందస్తు లీకులు, డబ్బులిచ్చిన పిల్లలకు జవాబుల ప్రత్యేక శిక్షణ జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఆ నిర్ణీత కేసులు వదిలేసి సర్వసాధారణంగా నీట్ నిర్వహణలో అక్రమాలే లేవంటూ క్లీన్‌చిట్ ఇస్తే సరిపోతుందా గోధ్రా, పాట్నా లాంటి కొన్ని కేంద్రాలకే లీక్ పరిమితమైందన్న ఎన్టీఏ వాదన సరైనది కాదు. భౌగోళిక సరిహద్దుల్ని చెరిపేసిన సోషల్ మీడియా శకంలో ఒకచోట లీకైన పేపర్ అక్కడికే ఆగుతుందనుకోవడం అజ్ఞానం. పైగా రాజస్థాన్, ఢిల్లీ, జార?ండ్, బెంగాల్‌లోనూ లీకువీరుల అరెస్టులే నిదర్శనం. సీబీఐ దర్యాప్తును బట్టి దోషులైన అభ్యర్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఏ హామీ ఇస్తోంది. అక్రమ ర్యాంకర్లపై చర్యలు సరే... వాళ్ళ నేరం వల్ల దేశవ్యాప్తంగా ఇబ్బంది పడి, ర్యాంకుల్లో వెనకబడ్డ లక్షలాది విద్యార్థుల మాటేమిటి? వారికి న్యాయం చేసేదెట్లా? ఇకపై పేపర్, పెన్ను వాడే ఓఎంఆర్ విధానం వదిలి కంప్యూటర్ ఆధారిత పరీక్షకు మారతారట. ప్రైవేట్ ఏజెన్సీలపై అతిగా ఆధారపడే ఆ పరీక్షలూ అంత నిర్దుష్టమేమీ కాదని ఎన్టీఏనే నిర్వహించే యూజీసీ నెట్ పరీక్ష రద్దుతో ఇటీవలే తేలిపోయింది. ఈ పరిస్థితుల్లో పరీక్షా విధానమే కాదు, ఎన్టీఏ సహా వ్యవస్థనే సమూలంగా ప్రక్షాళించడం అవసరం. రీ-టెస్ట్ పెట్టాలా వద్దా అన్న చర్చ కన్నా అది ఇంకా కీలకం. నిజానికి, ప్రతిభకు పెద్ద పీట వేయడానికి ఉద్దేశించిన పరీక్షా వ్యవస్థలు లోపభూయిష్ఠంగా మారుతున్న తీరు విచారకరం. చదువులు, ప్రవేశ పరీక్షల మొదలు ఉద్యోగాల పోటీ పరీక్షల దాకా అన్నిటి మీదా నీలినీడలే. ప్రశ్నపత్రాల లీకుల దగ్గర నుంచి జవాబు పత్రాల మూల్యాంకనంలో లోటుపాట్ల దాకా ప్రతి స్థాయిలోనూ నిత్యం వివాదమే. గత 7 ఏళ్ళలో, 15 రాష్ట్రాల్లో 70 లీకులతో 1.4 కోట్లమంది బాధితులే. వెరసి పరీక్షల ప్రాథమిక లక్ష్యమే దెబ్బతింటోంది. ఆగి, ఆలోచించాల్సిన తరుణమిది. మన పరీక్షల విధానం, వాటి ప్రాథమిక లక్ష్యం, ప్రయోజనాలపైన మథనం జరపాల్సి ఉంది. జ్ఞాపకశక్తిని పరీక్షించే పద్ధతుల నుంచి పక్కకు వచ్చి, జ్ఞానాన్ని పరిశీలించే మార్గాల వైపు ఇప్పటికైనా మన పరీక్షా వ్యవస్థలు మళ్ళాల్సి ఉంది. ప్రతి పరీక్షనూ వ్యాపారంగా మారుస్తూ, తప్పుడు మార్గాలు వెతుకుతున్న చీడపురుగుల్ని ఏరివేసేందుకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల నుంచి పాఠశాల బోర్డ్ దాకా పబ్లిక్ పరీక్షల్లో అక్రమాల నిరోధానికి జూన్ 21 నుంచి పార్లమెంట్ ఓ కొత్త చట్టం తెచ్చింది. అది ఏ మేరకు అవతవకల్ని అరికడుతుందో చూడాలి. ఏమైనా, పరీక్ష జ్ఞానానికి గీటురాయిగా ఉండాలే కానీ, ప్రతిసారీ పిల్లలకు శిక్షగా మారితేనే కష్టం.

